
సామాజిక, రాజకీయ పక్షపత్రిక

25 ఫిబ్రవరి 2018
పేజీలు : 36
వెల : 10/-

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల



## విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన “పరీక్ష పర్ చర్చ”



## వరుస చేరికలతో బిజెపిలో జోష్




కష్టాలను మరిచిపోవడం, రహస్యాలను దాచిపెట్టడం, అవకాశాలను సద్వినియోగపరచుకోవడం అనే మూడూ నిజంగా కష్టమైనవి. – చిలో

# Swamy Vivekananda Seva Samithi Education Trust

Since 1988

## HINDU PUBLIC SCHOOL

Affiliated to CBSE

SANATHNAGAR, HYDERABAD-18.Phone:04023704355,23711185

E-mail ID : hindu_pschool88@yahoo.com

Visit us : www.hindupublicschool.com



28 Years of Quality Education

* Affiliated to CBSE + NCC (Boys & Girls) + ABACUS + IIT + YOGA
* DANCE + MUSIC + KARATE + ART & CRAFT + SPORTS

## HINDU TECHNO SCHOOL

Regd. by Govt. of Telangana

APHB Colony, Opp. IDPL Colony, Chintal, HYDERABAD – 18

Phone : 040 – 23721122, 23079869

E-mail ID : hindutechno1@gmail.com

Vist us : www.hindutechnoschool.com



Building Firm Foundation for Bright Future

+YOGA + DANCE + KARATE + ART & CRAFT + SPORTS

## HINDU JUNIOR COLLEGE FOR GIRLS
## HINDU DEGREE & PG COLLEGE FOR WOMEN

Near Hanuman Devastanam, Sanath Nagar, Hyderabad – 18. Phone : 040 – 65505981

Visit us : www.hinducollegeforwomen.com

Courses Offered for INTERMEDIATE M.P.C. - Bi.P.C - M.E.C. - C.E.C.

**B.Sc.**
*Maths, Physics, Computer Science
*Maths, Statistics, Computer Science
*Maths, Chemistry, Computer Science
*Maths, Electronics & Computer Science
*Micro Biology, Chemistry, Computer Application
*Micro Biology, Bio-Technology, Chemistry



**B.Com.** * Regular * Computers

**M.Com, M.Sc.** Computer Science * Organic Chemistry

**B. Shyam Sunder Goud**
B.Com., L.L.B.
Managing Trustee
Swamy Vivekananda Seva Samithi Education Trust






విద్యను దాచుకోవడం కన్నా పంచితే మరింత పెరుగుతుంది- మహాత్మా గాంధీ

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:28 | సంచిక:07 | 25 ఫిబ్రవరి 2018

## ఈ సంచికలో...


- ఏకపక్ష అభివృద్ధితో ముప్పు తప్పదు! ... 05
- సేవాలాల్ జీవితాన్ని పాఠ్యాంశంగా చేయాలి! ... 06
- కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపే తరుణం ఆసన్నమైంది ... 07
- బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు ... 08
- విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన "పరీక్ష పర్ చర్చ" ... 10
- ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు! ... 13
- 'పీఎన్‌బీ' పాపం కాంగ్రెస్‌దే! ... 14
- సంస్కరణలకు కాంగ్రెస్ గ్రహణం ... 16
- మోదీ సఫల దౌత్యనీతికి నిదర్శనం ... 17
- వరుస చేరికలతో బిజెపిలో జోష్ ... 18
- ప్రాథమిక ప్రాధాన్యత రాజ్యానిది కాక మరెవరిది! ... 20
- పశ్చిమ దేశ విధానాలు మనకు నప్పవు! ... 21
- జమ్మూ కశ్మీర్‌లో మళ్లీ ఉగ్రదాడులు ఎందుకు పెరుగుతున్నాయి? ... 22
- నాగాలాండ్‌లో తారాస్థాయికి చేరుకున్న మత రాజకీయాలు ... 23
- మద్దతు ధరకై త్వరలో పకడ్బందీ విధానం ... 24
- మాల్దీవ్స్ సంక్షోభం - భారత్ దృక్పథం ... 26
- ప్రజల కోసం ప్రజల బడ్జెట్ ... 27
- ప్రభుత్వ నేరమయ నిర్లక్ష్యానికి నిదర్శనం ... 29
- కేటీఆర్.. చదువుకున్న నిరక్షరాస్యుడు! ... 30
- కేసీఆర్‌ను వెంటాడుతున్న పునర్విభజన షాక్! ... 31
- కొలువుల జాతరకు మంగళం! ... 32
- 'ఆయుష్మాన్ భారత్' ప్రపంచంలోనే అత్యుత్తమం ... 33
- కళా బృందాలతో పల్లెపల్లెలో ప్రజా చైతన్యయాత్రలు ... 34


మీ వార్తలు, సంబంధిత ఫోటోలు (ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా) మెయిల్‌ద్వారా కూడా జనసందేశ్‌కు క్షణాల్లో పంపించవచ్చు. మీరు పంపవలసిన చిరునామా (ఈ-మెయిల్): janasandesh@yahoo.co.in

janasandeshmag@gmail.com

Phone No :040 24650866

Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU**
on behalf of Bharateeya Janata Party and
Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan,
Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.

## సంపాదకీయం

# ఏకపక్ష అభివృద్ధితో ముప్పు తప్పదు!

కంటితో చూసి నాణ్యమైన ఆహారాన్ని ఎంచుకుంటాం. చూపులకు నచ్చిన దాన్ని చేతులతో తీసుకుని నోటికి అందించబోయే ముందు స్వల్పంగా వాసన కూడా చూసి మంచి చెడులను నిర్ణయిస్తాం. బాగుందనిపించి నోట పెట్టాక రుచి చూసిన నాలుక ఓకే చెప్పాకే నమిలి తింటాం. మెత్తగా గుజ్జుగా మార్చి మింగుతాం. ఇక చాలు అని పొట్ట చెప్పే దాకా ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఇక్కడ చేతులు, కళ్ళు, ముక్కు, నాలుక, పళ్ళు పనిచేస్తున్నాయి. హాయిగా కూచుని మింగడం మినహా ఇందులో పొట్ట చేసిందేమిటి? కనుక దేహాన్ని, దేహ భాగాలను పొట్ట పోషిస్తోందా, లేక కొన్ని ముఖ్యమైన దేహభాగాలే పొట్టను పోషిస్తున్నాయా? ఎప్పుడో పాతరోజుల్లో రెండు, మూడు తరగతి పుస్తకాల్లో చదివిన పాఠంలా ఉందా!

తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకు కూడా సరిగ్గా ఇలాంటి సందేహమే వచ్చింది. పొట్ట స్థానంలో కేంద్రాన్ని, దేహభాగాల స్థానంలో కొన్ని రాష్ట్రాలను పేర్కొని ఆయన ఈ సందేహాన్ని లేవనెత్తారు. వివిధ పన్నుల రూపేణా తెలంగాణ నుండి కేంద్రానికి వెళ్ళిన సొమ్ము, వివిధ పథకాలు, గ్రాంట్లు, వాటాలు క్రింద కేంద్రం నుండి తెలంగాణకు అందిన సొమ్మును గణాంకాలతో సహా వివరించి ఎవరు ఎవర్ని పోషిస్తున్నారో అమిత్ షా తెలుసుకోవాలి, బిజెపి సమాధానం చెప్పాలి అన్నారాయన.

తనలోకి చేరిన ఆహారం మొత్తాన్ని జీర్ణం చేసి దేహంలోని వివిధ భాగాలకు అవసరాలకు తగినట్లు పంపిణీ చేస్తున్న ఆరోగ్యవంతమైన పొట్టలాగా పన్నుల రూపంలో కేంద్రానికి వచ్చిన ఆదాయాన్ని నిర్ణీత దామాషా ప్రకారం రాష్ట్రాలకు పంచుతున్నారు ఆదర్శ పాలకుడైన మోదీ. జీర్ణమైన ఆహారాన్ని దేహ భాగాలకు పంచకుండా కొవ్వుగా మార్చి దాచుకుని బలిసే పొట్టలాగా యావత్ తెలంగాణ ప్రజల త్యాగ ఫలాన్ని కీలకమైన పదవుల రూపంలో తన కుటుంబానికి పరిమితం చేసుకున్న కెసిఆర్‌కు ఇలాంటి ప్రశ్నలు వేసే నైతిక హక్కు లేదు. సమాచార శాఖ వారి ఎదుట ఆయన చేసిన ప్రసంగం వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

ఇదే తర్కంతో కెసిఆర్‌ను ప్రశ్నిస్తే ఆ ప్రశ్నలు ఇలా ఉంటాయి. తెలంగాణ బొక్కసాన్ని నింపుతున్న ఆదాయంలో సగానికి పైగా హైదరాబాద్ నగరం నుండే వస్తోందని అధికారిక లెక్కలే చెపుతున్నాయి. రాష్ట్ర ఆదాయంలో దామాషా ప్రకారం రావాల్సిన మొత్తం నిధులను ఏంచేశారు? హైదరాబాద్ నగర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు పెట్టారా? లేక పురపాలక శాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి తనయుడు, ఇతర తెరాస నేతలు కలిసి ఉమ్మడిగా కాని, వాటాలు వేసుకుని గాని బొక్కేశారా? మా నిధులన్నీ మాకే ఖర్చు చేసుంటే మా నగర రోడ్ల ఖర్మ ఇలా కాలిందేమని అడిగితే కెసిఆర్ సమాధానమేంటి?

ప్రజల్లో ప్రాంతం, భాష, యాస వంటి భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనాలు పండించుకునే కెసిఆర్ లాంటి స్వార్థపరులు అడగాల్సిన ఈ ప్రశ్నలను బిజెపి శ్రేణులు అడగలేవు. ఒకే దేశం ఒకే ప్రజ అనే భావన నరనరాన జీర్ణించుకున్న బిజెపి ఇలాంటి ప్రశ్నలు అడగదు, అడగమని పౌరులను ప్రేరేపించదు.

సత్యదృష్టితో హైదరాబాద్ నగరాభివృద్ధికి, ఆదాయ వృద్ధికి గల కారణాలను పరిశీలిస్తే భారత ప్రభుత్వ, భారత ప్రజల పాత్ర కూడా ఉందని తేటతెల్లమవుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హైదరాబాద్ రాజధాని కావడం వల్ల పారిశ్రామిక అభివృద్ధికి, వర్తక వాణిజ్య సంస్థల ఏర్పాటు, నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలకు కొరత ఉండదనే దృష్టితోనే దేశంలోని ఇతర ప్రాంతాల వారితో పాటు, రాష్ట్రంలోని ఆంధ్రతో సహా అన్ని ప్రాంతాల నుండి పెట్టుబడిదారులు హైదరాబాద్‌కు వచ్చారు, పరిశ్రమలు, సంస్థలు స్థాపించారు.

మద్రాసులో స్థిరపడిన పలువురు తెలుగు సినీ ప్రముఖులు సైతం అలనాటి ముఖ్యమంత్రుల ఆహ్వానం మేరకే హైదరాబాద్‌కు తరలి వచ్చారు. ఆ కారణంగానే భాగ్యనగర్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందింది. ప్రభుత్వ ఆదాయమూ పెరిగింది. హైదరాబాద్‌లో వసూలయ్యే పన్నుల్లో 40శాతం ఏపీవాళ్ళు కడుతున్నదేనని, నీతి అయోగ్ ఉపాధ్యక్షుడు రాజీవ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా ప్రస్తావించదగినవి.

వర్తమానం



# సేవాలాల్ జీవితాన్ని పాఠ్యాంశంగా చేయాలి!

భారతదేశంలో సంత్ సేవాలాల్ వంటి పుణ్యమూర్తులు జన్మించి ఈ సమాజానికి ఎంతో సేవ చేశారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి హన్స్‌రాజ్ గంగారాం అహిర్ అన్నారు. ఫిబ్రవరి 15న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బిక్కూనాథ్ నాయక్ నేతృత్వంలో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ 279వ జయంతి వేడుకల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్‌తో పాటు ఆయన పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ హిందూ ధర్మం కోసం ఎంతో కృషి చేశారని, ఆయన చూపిన సేవా మార్గం అందిరికీ ఆదర్శనీయమని కేంద్ర మంత్రి అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో సేవాలాల్ చేసిన కృషి ఎన్నటికీ మరవలేనిదని ఆయన కొనియాడారు. హిందూ ధర్మం కోసం సంత్ సేవాలాల్ చేసిన అనేక కార్యక్రమాలు ఈనాటి యువతకు ముఖ్యంగా బంజారాలకు మార్గదర్శకమని అన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్ మాట్లాడుతూ... బంజారాలు, లంబాడీలు, గిరిజనులు... పేరేదైనా వారందరి సంస్కృతి, సాంప్రదాయాలు విభిన్నమని, కొండ కోనల్లో పుట్టి, పెరిగిన వారి జీవన నేపథ్యం.. ఇప్పటి ఆధునాతన గిరిజనుల్లో సైతం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని అన్నారు. అలాంటి గిరిజన జాతి కోసం అలుపెరుగని శ్రమ చేసిన కారణ జన్ముడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ అహింసా సిద్ధాంతం కోసం పాటు పడ్డారన్నారు.

ఉపాధి కోసం దేశమంతా పర్యటిస్తూ... సంచార జీవనాన్ని కొనసాగించిన లంబాడీలు సేవాలాల్ మహారాజ్‌ను దేవుడిగా భావించి కొలుస్తారన్నారు. లంబాడీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా.. అహింస సిద్ధాంతానికి పునాదులు వేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని డాక్టర్ లక్ష్మన్ కొనియాడారు. అమాయక మూగజీవాలను బలిస్తుంటే చూడలేక, ఒకవేళ అమ్మవారికి బలే ఇష్టమనుకుంటే.. తానే బలైపోతానంటూ నిర్ణయించుకుని, ప్రజల సమక్షంలో తన తలను ఖండించుకుని అమ్మవారి కాళ్ల దగ్గర పడిపోయిన ఆదర్శమూర్తి అని ఆయన అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాల్లో ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడిలు అరికట్టడం వంటివి ఉన్నాయని అన్నారు.

సంత్ సేవాలాల్ దేశం కోసం చేసిన త్యాగాలను నేటి యువతకు బోధించాల్సిన అవసరం ఉందని, సంత్ సేవాలాల్ జీవితాన్ని రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశంగా చేసి నేటి తరానికి ఆయన ప్రబోధనలను అందించాలని డిమాండ్ చేశారు.

లంబాడీలు రజాకార్లతోనూ పోరాడారని లక్ష్మన్ గుర్తు చేశారు. తరతరాలుగా జాతి వివక్షకు గురవుతూ.. ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిలో వెనుకబడి ఉన్న గిరిజనుల మధ్య అంతరాలను దూరం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సంరక్షిస్తూ.. వారి అభివృద్ధికి కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని అన్నారు.

బంజారాల పేరుమీదనే హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌కు ఆ పేరు వచ్చిందని, కానీ ఇవాళ అక్కడ బంజారాలకు స్థానమే లేదని డాక్టర్ లక్ష్మన్ ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాలకు భూమి ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్.. చివరికి వివాదస్పదమైన భూమిని ఇవ్వడం శోచనీయమని అన్నారు. తెలంగాణ వస్తే నిమ్న కులాలకు గుర్తింపు వస్తుందని చెప్పిన కేసీఆర్... ఎస్టీలకు విద్య, ఉద్యోగాల్లో జనాభా ప్రాతిపదికన 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, తండాలను పంచాయతీలుగా మారుస్తామని వాగ్దానాలు చేసి చివరికి వారిని వంచించారని డాక్టర్ లక్ష్మన్ దుయ్యబట్టారు.

లక్షా యాభైవేల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో.. గిరిజనుల అభ్యున్నతి కోసం కనీసం రూ.15 వేల కోట్లు కూడా కేటాయించకపోవడం దారుణమని వాపోయారు. గిరిజనుల హక్కుల కోసం బిజెపి బాసటగా నిలుస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ వైస్ చైర్మన్ పేరాల శేఖర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**



సిద్ధాంతాల పట్ల నమ్మకం ఎంత అవసరమో, వాటిని ఆచరణలో పెట్టడంలో క్రమశిక్షణ అంతే అవసరం. – దీన్‌దయాళ్జీ

# కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపే తరుణం ఆసన్నమైంది

దళిత వ్యతిరేక విధానాలను అనుసరిస్తోన్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెట్టేందుకు బిజెపి తెలంగాణ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 'దళిత్ అదాలత్'లు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 6న ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో, ఫిబ్రవరి 10న సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో నిర్వహించిన 'దళిత్ అదాలత్'కు విశేష స్పందన వచ్చింది. పెద్దఎత్తున ప్రజలు హాజరై బిజెపికి మద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న బిజెపి తెలంగాణ అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ టీఆర్ఎస్ దళిత వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి దళితుడే అని చెప్పిన కేసీఆర్... ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దళితులను వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులంతా ఏకమై ఈ కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికే బిజెపి 'దళిత అదాలత్'లను నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. మొత్తం దళిత సమాజాన్ని అవమానపరిచే విధంగా రాజయ్యను ఉపముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించారని విమర్శించారు.

రాష్ట్రంలో భూమి లేని 6 లక్షల దళిత కుటుంబాలకు మూడెకరాల వ్యవసాయ భూమి ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, ఇప్పటివరకు ఎంతమంది దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశారో చెప్పాలని డా॥ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ప్రతి ఏటా 10వేల ఎకరాల భూమిని పంపిణీ చేస్తామన్న కేసీఆర్ ఈ నాలుగేళ్లలో కేవలం 9వేల ఎకరాలను పంపిణీ చేసి దళితులను దగా చేశారన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల విషయంలోనూ దళితులను మోసం చేశారని మండిపడ్డారు. పల్లెల్లో సాగునీరు, తాగునీరు కావాలని దళితులు అడిగితే మంచినీళ్లు కూడా అందివ్వని ఈ ప్రభుత్వం వాడవాడలో బెల్ట్‌షాపులు తెరిచి బారు, బీరు అందుబాటులో ఉండేలా చేస్తుందని దుమ్మెత్తి పోశారు.



దళితులపై దాడులు, అత్యాచారాలు రోజు రోజుకూ పెరుగుతున్నా.. ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర నటిస్తోందని దుయ్యబట్టారు. నేరేళ్లలో ఇసుక మాఫియా ఆగడాలపై ప్రశ్నించిన దళిత యువకులపై దాడులు అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురిచేసినా అందుకు బాధ్యులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు.

పేదలకు నాణ్యమైన విద్య అందించేందుకు విద్యా హక్కు చట్టం అమలు చేయాల్సిన ఈ ప్రభుత్వం.. ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాసేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. అధిక ఫీజులతో పేదలను దోచుకుంటున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విరుచుకుపడ్డారు. హేతుబద్ధీకరణ పేరుతో బడులు మూసివేసి పేదలకు విద్య అందకుండా చేస్తుందని అన్నారు. ప్రాథమిక పాఠశాల నుంచి మొదలుకుని విశ్వవిద్యాలయాల వరకు వేల సంఖ్యల్లో ఖాళీలున్నా వాటిని ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

దళితుడిని రాష్ట్రపతి చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదని అన్నారు. దళితుడిని పార్టీ అధ్యక్షుడిని చేసిన ఘనత బిజెపిదేనని, అయితే దాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ అయనను అవమానపాలు చేసిందని విమర్శించారు. టీఆర్ఎస్ ఓ దళితుడిని పార్టీ అధ్యక్షుడిగా చేయగలదా అని సవాల్ విసిరారు.

ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చర్యలు చేపట్టాలని డా॥ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడితే మద్దతు ఇస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ లేఖ రాయాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో బీసీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ అడ్డుకున్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 'దళిత అదాలత్'లు నిర్వహించి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెడతామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించడానికి దళితులంతా సంఘటితం కావాలని డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు.

దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో బిజెపి శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, ఎమ్మెల్యేలు చింతల రామచంద్రా రెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కుమార్, శేరి నర్సింగ్ రావు, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఛాయాదేవి, జాజుల గౌరి, రాష్ట్ర అధికార ప్రతినిధి పుష్పలీల, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఉదయ్ ప్రతాప్, దళిత నాయకులు చినరాము, రజనీరెడ్డి, కుంజా సత్యవతి, ఉప్పల శారద తదితరులు పాల్గొన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. - దీన్‌దయాళ్జీ

వర్తమానం



# బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు బీసీ సబ్‌ప్లాన్ తీసుకొచ్చి వచ్చే బడ్జెట్‌లో రూ.20వేల కోట్లు కేటాయించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 10న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో జరిగిన బీసీ సంగ్రామ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని కులాల వారు పాల్గొని రాష్ట్రాన్ని సాధిస్తే.. ఈ రోజు కేవలం కేసీఆర్ కుటుంబమే బాగుపడింది తప్ప ఎవరికీ ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు.

ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని, బీసీ-ఈ కింద ముస్లింలకు రిజర్వేషన్‌లు తేవడం వల్ల బీసీలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ-ఈ కోటాలో ముస్లింలు పోటీ చేస్తుంటే బీసీలకు అన్యాయం జరుగుతుందని, బీసీల వాటాను తన్నుకుపోతుంటే సామాజిక న్యాయం ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. బీసీల సమస్యలపై ముఖ్యమంత్రితో ప్రస్తావిస్తే... వెంటనే చట్టంలో మార్పు చేస్తామన్నారని, కానీ ఇంతవరకు బీసీల కోసం చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. అసెంబ్లీలో బీసీ సమస్యలపై లేవనెత్తితే మంత్రివర్గ ఉపసంఘం వేసి చర్చించారని, కానీ మంత్రివర్గ ఉపసంఘం ఏం చర్చించిందో తెలియదని, ఇంతవరకు ఆ నివేదికను ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు.

బీసీ విద్యార్థులకు దక్కాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా వారికి దక్కడం లేదని వాపోయారు. డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో బీసీలు అత్యధిక ఫీజులు కట్టలేక నష్టపోతున్నారని, దీంతో అనేకమంది బీసీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించలేక పోతున్నారని అన్నారు. తెలంగాణలో ఇంజినీరింగ్, ఎంబీఏ, ఏంసీఏ ఇతర వృత్తి విద్యా కోర్సులు అభ్యసిస్తున్న బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని డా॥ లక్ష్మన్ డిమాండ్ చేశారు. కుల వృత్తులు కనుమరుగై బీసీలు, వివిధ కుల వృత్తుల వారు అగమ్యగోచర పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

యాదవులకు గొర్లు ఇచ్చి... పెట్టుబడి దారులకు డెయిరీ ఫామ్‌లు కేటాయించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. బీసీ వ్యతిరేక విధానాలపై పోరుబాట పట్టేందుకే బిజెపి బీసీ సంగ్రామ సభలని స్పష్టం చేశారు. తమ హక్కుల సాధనం కోసం బీసీలంతా ఐక్యం కావాల్సిన తరుణం ఆసన్నమైందని డా॥ లక్ష్మన్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీసీలకు న్యాయం జరగాలంటే అది బిజెపి వల్లే సాధ్యమని స్పష్టం చేశారు.



పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ప్రధాని నరేంద్ర మోదీ పేదల సంక్షేమం కోసం శ్రమిస్తుంటే... ఓ బీసీ నేత ప్రధాని కావడాన్ని జీర్ణించుకోని కాంగ్రెస్ నేతలు.. చివరికి ఆయన వేసుకునే బట్టలు, తినే తిండి గురించి చౌకబారు మాటలు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. సామాజిక న్యాయం కోసం, జనాభా నిష్పత్తి ఆధారంగా విద్యా, వ్యాపార, రాజకీయ తదితర రంగాల్లో బీసీల వాటా బీసీలకు దక్కాల్సిన అవసరం ఉందని, అప్పుడే సామాజిక న్యాయం సాధ్యమని స్పష్టం చేశారు. బీసీ కులాలకు అన్ని రంగాల్లో సరైన వాటా దక్కేవరకు బిజెపి అలుపెరుగని పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు. యువకులు, కార్మికులు, కర్షకులతో పాటు అన్ని వర్గాల ప్రజలు బిజెపి వెంట నడవాలని డా॥ లక్ష్మన్ పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ఆచారి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రేమ్‌రాజ్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్, బిజెపి రాష్ట్ర మీడియా కన్వీనర్ వి.సుధాకర్ శర్మ, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్కా నర్సింహ్మా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త అశోక్ గౌడ్, పోరెడ్డి నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



చదువులో ఆనందాన్ని పొందితే జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకుంటాం. - గాంధీ

# దీన్‌దయాళ్ సేవలు చిరస్మరణీయం



ఫిబ్రవరి 11న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ బలిదాన దినం సదర్భంగా బిజెపి తెలంగాణ ఆ మహనీయుడిని ఘనంగా స్మరించుకుంది. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నేతలు పండిట్‌జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఒకప్పుడు ఇద్దరు ఎంపీలతో ఉన్న పార్టీ ఇప్పుడు సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేస్థాయికి ఎదిగిందంటే నాడు దీన్‌దయాళ్ వేసిన పటిష్టమైన పునాదుల ఫలితమేనని తెలిపారు. దీన్‌దయాళ్‌జీ ప్రవచించిన ఏకాత్మ మానవవాదం అనుసరణీయమని అన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తి అభివృద్ధి చెందాలన్న అంత్యోదయ స్ఫూర్తితోనే నేడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ బండారు దత్తాత్రేయ, శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి, శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, పార్టీ రాష్ట్ర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.■

## మహిళల సమస్యలపై ధర్నా




మహిళలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, వడ్డీ లేని రుణాల కోసం టీఆర్ఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు బిజెపి ఉద్యమాన్ని ఉధృతం చేస్తోంది. ఫిబ్రవరి 12న మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లిలోని మూసాపేట మునిసిపల్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో బిజెపి శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కాంతారావు, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయతో పాటు పెద్ద సంఖ్యలో బిజెపి శ్రేణులు పాల్గొన్నాయి. టీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా రాంచందర్ రావు స్పష్టం చేశారు.■

## ఎన్.వి.ఎస్.ఎస్ చొరవతో ఎలివేటర్ కారిడార్



ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ చొరవతో ఉప్పల్–నారపల్లి మార్గంలో ట్రాఫిక్ కష్టాలకు తెరపడనుంది. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉప్పల్–నారపల్లి ఎలివేటర్ కారిడార్ ప్రాజెక్టును పట్టాలెక్కించడంలో ప్రభాకర్ సఫలీకృతం అయ్యారు. ఈ మేరకు దిల్లీ వెళ్లి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఈ ప్రాజెక్టు ఆవశ్యకత వివరించారు. ఎన్.వి.ఎస్.ఎస్ అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన గడ్కరీ త్వరలోనే ఈ ప్రాజెక్టుకు టెండర్లను పిలవనున్నట్టు మంత్రి హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తయితే హైదరాబాద్–వరంగల్ హైవేపై ట్రాఫిక్ చిక్కుల నుంచి ప్రయాణికులకు విముక్తి కలగనుంది.■



ఫిబ్రవరి 11న పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ధర్మపురి మండలం జైన గ్రామంలో బిజెపి నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగు అశోక్, సంగెపు గంగారాం, గాజుల రామదాసు, దుర్గం సుధాకర్, కోరుట్ల మల్లికార్జున్, గవ్వల సునీల్, బంక నవీన్, వెంకటేష్, సుదర్శన్ రెడ్డి, సంగెపు ప్రదీప్, పుట్టపాక లింగన్న, శ్రీనివాస్ కిరణ్, వంశీ, సంతోష్, సాయికుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



ముఖచిత్ర కథనం

# విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన "పరీక్ష పర్ చర్చ"

• భువన

**ఫిబ్రవరి వచ్చిందంటే పరీక్షల సీజన్ మొదలైనట్టే.. దాదాపు అన్ని తరగతుల విద్యార్థులు పరీక్షల సన్నాహాల్లో తలమునకలవుతారు. పరీక్షలు ఎలా ఉంటుందో అని... పాస్ అయితామా లేదా అని.. ఎన్ని మార్కులు వస్తాయో అని ఆందోళన చెందుతారు. ఇలాంటి తరుణంలో దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేరుగా సంభాషించారు. ఫిబ్రవరి 16న ఢిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో విద్యార్థులతో 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో ముచ్చటించారు. వివిధ టీవీ ఛానెళ్లు, మొబైల్ యాప్, మైగావ్ వెబ్‌సైట్‌ల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న వేలాది మంది విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. స్నేహితుడిగా మారి స్ఫూర్తిని నింపారు. పట్టుదలను రగిలించారు. ఆశలను రేకెత్తించారు. ఆత్మీయంగా అనునయించారు. తన అనుభవాన్నంతా రంగరించి.. చదువులు, పరీక్షల కోసమే కాదంటూ.. జీవితానికి అవసరమైన ఎన్నో మెలకువలు చెప్పారు! విద్యార్థులు అడిగిన రకరకాల ప్రశ్నలకు గంటన్నర పాటు విపులంగా జవాబులిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని మాటల్లోని ముఖ్యాంశాలను చూద్దాం.**

"టెన్షన్ పడుతున్నారా ఏంది? ఈ దేశ ప్రధానితో మాట్లాడుతున్నామన్న విషయాన్ని కొద్దిసేపు మీరంతా మర్చిపోండి. నేను మీ స్నేహితుడ్ని... పక్కా మీ మిత్రుడిని... ఒక రకంగా ఈ రోజు పరీక్ష మీకు కాదు... నాకు! చివర్లో పదికి నాకు ఎన్ని మార్కులేస్తారో మీరే వెయ్యండి..!!

పరీక్షలకు ఎంత ఆత్మవిశ్వాసంతో తయారైనా భయం వీడటం లేదు.. దాన్నెలా ఎదుర్కోవాలన్నది చాలా మంది వేస్తున్న ప్రశ్న. ఇది కచ్చితంగా మంచి ప్రశ్నే. మనం తక్కువేం కష్టపడం. మనతో పాటు తల్లిదండ్రులు, టీచర్లు కూడా ఎంతో శ్రమిస్తారు. అయినా భయంగా ఉంటోందంటే ఆత్మవిశ్వాసం పెంచుకోవాలని అర్థం. అది లేకపోతే ఎంత కష్టపడినా ఫలితం ఉండదు. మనం పరీక్షకు కూర్చున్నప్పుడు ఏదో పదం అవసరమవుతుంది. అది ఏ పాఠంలో, ఏ పేజీలో... ఎన్నో పంక్తిలో ఉందో గుర్తుకొస్తుంటుంది కానీ.. ఆ పదం గుర్తుకు రాదు. అవునా...? (అవునంటూ పిల్లలు పెద్దగా చప్పట్లు) స్వామి వివేకానంద 'అహం బ్రహ్మాస్మి' అని చెబుతుంటారు. మిమ్మల్ని మీరు తక్కువగా అనుకోవద్దు, నేనే బ్రహ్మరూపం అనుకోండనేవారు. అదే ఆత్మవిశ్వాసాన్ని ప్రేరేపిస్తుంది. ఆయన చెప్పిన మరో గొప్ప మాట... ముక్కోటి దేవతలు మీపై ఆశీర్వచనాలు కురిపించినా... మీలో ఆత్మవిశ్వాసం లేకపోతే నిష్ఫలమే. ఆత్మవిశ్వాసం లేని వారిని దేవతలు కూడా ఏమీ చేయలేరు...



జీవితంలో వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్లే. – స్వామి వివేకానంద

ఆత్మవిశ్వాసం అన్నది మందో, మూలికో కాదు. సుదీర్ఘ ప్రసంగాలు విన్నంత మాత్రాన ఆత్మవిశ్వాసం వస్తుందని చెప్పలేం. ప్రతి క్షణం మనం కష్టాన్ని నమ్ముకోవాలి. ఎప్పుడైనా మూడంతస్తులు ఎక్కాల్సి వస్తే అందరికంటే ముందు ఎక్కినవాడికి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఎక్కలేనివాడికి అప్పటికి రాకపోయినా మరుసటి రోజు మళ్లీ ప్రయత్నిస్తాడు. మనం ప్రయత్నం చేసే కొద్దీ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

మనం పరీక్ష రాస్తున్నామనీ, మనకు ఎవరో మార్కులు వేస్తున్నారన్న భావనను మనసులోంచి తీసేయండి. నాకు నేనే ఎగ్జామినర్ అనుకోండి. నా భవిష్యత్తు నిర్దేశకుడిని నేనే అనుకోండి. అప్పుడు చూడండి. ఆత్మవిశ్వాసం మీదవుతుంది.

ఇప్పుడే ఓ వార్త నన్ను హత్తుకుంది. ప్రస్తుతం దక్షిణ కొరియాలో శీతాకాల ఒలింపిక్స్ జరుగుతున్నాయి. అందులో కెనెడా యువకుడు మార్క్ కాంస్య పతకం గెలుచుకున్నాడు. నిజానికి అతనికి శిక్షణ సమయంలో 15, 20 గాయాలయ్యాయి. 11 నెలల పాటు కోమాలోకి వెళ్లాడు. అయినా కాంస్యం గెలుచుకున్నాడు. అతను తన ఫేస్‌బుక్ పేజీలో.. కోమాలో ఉన్న ఫోటో, కాంస్యం అందుకుంటున్న ఫోటో పక్కపక్కనే పెట్టి.. 'ధన్యవాద్ జిందగీ' అని రాసుకున్నాడు. ఎంత ఆత్మవిశ్వాసం!

ఒకసారి నేను 'మన్ కీ బాత్'లో సచిన్ టెండూల్కర్‌తో మాట్లాడుతుంటే ఓ పిల్లాడి ప్రశ్నకు ఆయనిలా జవాబిచ్చాడు. 'నేను ఆడేటప్పుడు అంతకుముందు ఎలాంటి బాల్ వచ్చింది, దాన్ని కొట్టానా? లేదా? పరుగులు తీశానా లేదా? అన్నది మనసులో పెట్టుకోను... అలాగే తర్వాత బాల్ ఎలా వస్తుంది? దాన్ని ఫోర్ కొట్టాలా? సిక్స్ కొట్టాలా? అన్నదీ ఆలోచించను... అప్పుడు రాబోయే బంతి గురించే ఆలోచిస్తాను... మిగతావన్నీ మరిచిపోతాను' అని చెప్పారు. అదీ పద్ధతి అంటే. వర్తమానంలో జీవించే అలవాటు చేసుకోవాలి.

భావోద్వేగ సమతౌల్యానికి (ఈక్యూ) జీవితంలో పెద్ద పాత్ర ఉంటుంది. అది స్ఫూర్తినిస్తుంది. రిస్క్ తీసుకొనే సామర్థ్యాన్ని పెంచుతుంది. ఓ ఉపాధ్యాయుడు పిల్లల జన్మదినం రోజు తల్లిదండ్రులతో కలిసి ఏదో ఒక అనాథాశ్రమానికో, ఆసుపత్రికో వెళ్లి రావాలన్న షరతు పెట్టాడు. దాని వెనుక ఉన్న తర్కమేంటి? అని ఓసారి ఆయన్ను అడిగాను. అందుకు ఆయన సమాధానమిస్తూ పిల్లల ఐక్యూ పెంచడానికి స్కూల్లో నా వంతు ప్రయత్నం చేస్తా. కానీ భావోద్వేగ బంధాలు.. ఎమోషనల్ బాండింగ్.. అర్థం కావాలంటే పిల్లలను కష్టాలు, కన్నీళ్లు, ఇబ్బందులున్న చోటికి తీసుకువెళ్లాలన్నారు. దానివల్ల పిల్లలు ఆ బాధలతో సహానుభూతి పొందుతారు. ఇది అందరూ చేయాలి.

పరీక్షల్లో 90 శాతం మార్కులు సాధించినా తల్లిదండ్రులు సంతృప్తిపడటం లేదు.. 'వాళ్లకు క్లాస్ తీసుకోమని' చాలామంది అడుగుతున్నారు. కానీ మనం తల్లిదండ్రుల ఉద్దేశాన్ని అనుమానించకూడదు. వారిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. మనం కోసం వాళ్లు జీవితాన్ని అర్పిస్తారు. వాళ్లు మన కోసమే ఆలోచిస్తున్నారు కదా అనుకుంటే వారిని అర్థం చేసుకోవడానికి మనసు తెరుచుకుంటుంది. లేదంటే నాన్న ఆఫీసు నుంచి వచ్చే టైం అయింది కాబట్టి బుక్కు తీసుకొని కూర్చుందాం అనుకుంటాం. అలాంటి వాతావరణం మంచిది కాదు.

డాక్టరో... ఇంజనీరో కావాలనుకునప్పుడు.. అది కాలేకపోతే... నిరాశకు గురవుతారు. 'క్రయింగ్' అనేది 'ట్రయింగ్' కావాలి. ఏడుస్తూ కూర్చోకూడదు. అందువల్ల ఏదో కావాలని కాకుండా ఏదో ఒకటి చేయాలని లక్ష్యంగా పెట్టుకోండి. అది చేయడం మొదలు పెట్టిన తర్వాత మీకు సంతృప్తి కలగడం ప్రారంభమవుతుంది.

చాలామందికి నీటి రుచి తెలిసి ఉండదు.. కారణం గటగటా తాగడమే. అలాకాకుండా నిదానంగా తాగుతూ దాని రుచి ఆస్వాదించండి... దాన్నే శ్రద్ధ అంటారు. మన జీవితాన్ని మనమే మలచుకోవచ్చు.

ఒకే టైం టేబుల్ 365 రోజులు పనికి రాదు. సమయానుకూలంగా మారాలి. ఒక్కోసారి అనుకోకుండా వేరే పని చేయాల్సి వస్తుంది. అలాంటప్పుడు రెండింటి మధ్య సమయం సర్దుబాటు చేసుకోవాలి తప్పితే... కొత్తగా వచ్చిపడినది చేయాలా? వద్దా? అన్న సంఘర్షణ రాకూడదు.

ముందు పుస్తకం పెట్టుకొని చదుకుంటున్నా మనం ఆఫ్‌లైన్‌లో ఉంటే ఫలితం ఉండదు. అందువల్ల మనం ఏ పనిచేస్తుంటామో దానిపై పూర్తిగా దృష్టి పెట్టాలి. ఎప్పుడూ ఆన్‌లైన్‌లో ఉండాలి.

- కొందరు తల్లిదండ్రులు తమ పిల్లల శక్తిసామర్థ్యాలను తెలుసుకోకుండానే తమ ఆశలను, తీరని కోరికలను వారి మీద రుద్దే ప్రయత్నం చేస్తారు. ఇప్పుడు చదువు సామాజిక హోదా అయిపోయింది. శుభకార్యాలకు వెళ్లినప్పుడు పిల్లలేం చేస్తున్నారో మాట్లాడుకోవడం తల్లిదండ్రులకు అలవాటైంది. వాళ్ల పిల్లలు అక్కడికెళ్లారు... వీళ్ల పిల్లలు అది చేస్తున్నారు.. నేను మావాడు ఏం చేస్తున్నాడో చెప్పలేని పరిస్థితి దాపురించిందని ఇంటికొచ్చి పెద్దలు బాధపడుతుంటారు. ఆ సమయంలో ఎదురుపడ్డామో చచ్చామే! ఖేల్‌ఖతం!! కాబట్టి మనసువిప్పి మీ ఆలోచనలను తల్లిదండ్రులతో పంచుకోండి. వాళ్లు మంచి మూడ్‌లో ఉన్నప్పుడు చెప్పండి!



- మన పిల్లలంతా పుట్టుకతోనే పెద్ద రాజకీయ నాయకులు! ఇంట్లో ఏ పని ఎవరితో చెబితే అవుతుందో వాళ్లకు బాగా తెలుసు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. దాన్ని గుర్తించి తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే పిల్లలు ఎంత స్థాయికైనా ఎదుగుతారు. పిల్లలపై ప్రేమ చూపండి... ఒత్తిడి చేయొద్దు. మార్కులు రాకపోతే ప్రపంచం మునిగిపోదు. ఒక పరీక్షే జీవితం అవుతుందా? అబ్దుల్ కలాంను చూడండి. ఆయన తొలుత పైలట్ కావాలనుకొని విఫలమయ్యాడు. అంతమాత్రాన ఆయన జీవితం అయిపోయిందా... గొప్ప శాస్త్రవేత్త కాలేదా? ఉత్తమ రాష్ట్రపతిగా పేరు తెచ్చుకున్నారు.
- చాలామంది పిల్లలు ఎంత అనుకున్నా చదువుపై మనసుపెట్టలేకపోతుంటారు. నిజానికి శ్రద్ధ పెట్టడం అంటే అదేదో ప్రత్యేక పద్ధతేమో అనుకుంటుంటారు. అదేం కాదు. మీరు ప్రతి రోజూ ఏదో పని శ్రద్ధతో చేసుకుంటూ ఉంటారు. అదేమిటో గుర్తించండి. పాటలు వింటున్నప్పుడు దాని వీడియో కూడా మనసులో మెదలుతుంటుంది. ఫ్రెండ్‌తో ఫోన్లో మాట్లాడుతుంటే.. పాటలూ, చివరికి అమ్మ పిలుపులు కూడా వినపడవు. ఇలా మీరు ఏయే అంశాలపై మనసు పెట్టి పనిచేస్తున్నారో, ఎందుకు చేస్తున్నారో విశ్లేషించుకోండి. అదే కారణాలను అన్నింటికీ అన్వయించుకుంటే నిదానంగా శ్రద్ధ పెరుగుతూ పోతుంది. కొన్ని మాటలు మనకు పదేళ్ల తర్వాతా గుర్తుంటాయి కదా! దాన్ని బట్టి మనకు జ్ఞాపకశక్తిలో లోపం లేదన్నది సుస్పష్టం. మనసును హత్తుకున్నవాటిని మరిచిపోలేం. మనస్సు, బుద్ధి, శరీరం, హృదయం, ఆత్మ అన్నింటినీ ఒకతాటిపైకి తెచ్చినప్పుడు శ్రద్ధ సాధ్యమవుతుంది. అది సాధన చెయ్యాలి.
- మీరు దేనిమీదైనా దృష్టి పెట్టాలనుకుంటే.. ఫోకస్ పెట్టాలనుకుంటే ముందు 'డీఫోకస్' ఎలాగో నేర్చుకోండి. పాతవి ఖాళీ కాకపోతే పాత్రలో కొత్తవి పట్టవు. మనం పంచభూతాలతో అనుసంధానమై ఉంటామో అప్పుడు మనలో కొత్త శక్తి వస్తుంది. ఒట్టి కాళ్లతో మట్టిపై పరుగెత్తినప్పుడు కలిగే ఆనందాన్ని అనుభవించండి. నిరంతరం ఫోకస్ పెట్టాలనుకోవడం పెద్ద తప్పు. అలాచేస్తే గానుగెద్దుకు గంతలు కట్టినట్లు అక్కడే తిరుగుతూ ఉంటుంది. అలాంటి పరిస్థితి మనకొద్దు. మనకు మనం నచ్చినట్లు ఉందాం. సంతోషం కల్గించేది

**విద్యార్థి: వచ్చే ఏడాది మనిద్దరికీ పరీక్షలున్నాయి. నాకు 12వ తరగతి బోర్డు పరీక్ష, మీకు సాధారణ ఎన్నికల పరీక్ష... అందుకు మీరు పూర్తి సిద్ధంగా ఉన్నారా?**



**మోదీ:** పరీక్షలు, ఫలితాలు.. మార్కులు.. 'బై ప్రోడక్ట్'లు కావాలి. మీరు మీ పనిచేస్తే వచ్చే ఫలితాలు వస్తాయి. మార్కులను దృష్టిలో పెట్టుకొని పని చేస్తే మనం చేయాలనుకున్నది చేయలేం. రాజకీయాల్లోనూ నేను ఇదే సిద్ధాంతంతో వెళ్తాను. 125 కోట్ల ప్రజల కోసం నాకున్న శక్తిసామర్థ్యాలు, సమయం, తెలివితేటలు అంకితం చేస్తాను. ప్రతీక్షణం... శరీరంలోని కణ కణం... ప్రజల కోసం ధారపోస్తా. ఎన్నికలు వస్తుంటాయి... పోతుంటాయి... అవంతా బై ప్రోడక్ట్. మీకు సంవత్సరంలో ఒకసారి పరీక్షలు వస్తాయి. మాకు 24 గంటలూ పరీక్షలే. దేశంలో ఏదో ఒక మూల మునిసిపాలిటీలో ఓడిపోతే అదే బ్రేకింగ్ న్యూస్ అవుతుంది. మోదీకి దెబ్బ అంటూ ప్రచారం చేస్తారు. ఇంకోటి... రాజకీయాల్లోకి ఆలస్యంగా వచ్చాను. ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్నప్పటికీ మానసికంగా రాజకీయాల్లో లేను. నా గుణంలో అది లేదు. ఏదో ఒకటి చేయడమే నా సహజగుణం.

గతంలో జన్‌సంఘ్ పేరుతో ఒక రాజకీయ పార్టీ ఉండింది. దాని గుర్తు గోడలపై వేయడానిక్కూడా దాని దగ్గర డబ్బులుండేవి కాదు. గుజరాత్ ఎన్నికల్లో అది 103 అభ్యర్థులను నిలబెట్టింది. అందులో 99 మందికి డిపాజిట్లు పోయాయి. రాజకీయాల్లో డిపాజిట్లు పోవడం చాలా దారుణమైన అంశంగా భావిస్తారు. నలుగురికి డిపాజిట్లు దక్కాయి. ఆ నలుగురి డిపాజిట్ల సొమ్ము వెనక్కురావడంతో జన్‌సంఘ్ వాళ్లు పెద్ద పార్టీ చేసుకున్నారు. నిరాశ పడలేదు, మిఠాయిలు పంచుకున్నారు. ఆ ఆలోచన వల్లే అక్కడి నుంచి ఇక్కడి వరకూ రావటం సాధ్యపడింది. ఓటమిని అంగీకరించండి, ప్రయత్నాన్ని వదలొద్దని అటల్‌జీ అనేవారు. ఆ నినాదం ఎంతో ప్రేరణనిస్తుంది. అది ప్రతి ఒక్కరిలో రావాలి. మీ బోర్డు పరీక్షలకు నేను శుభాకాంక్షలు చెబుతున్నా. నా పరీక్షల కోసం 125 కోట్ల ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారు. అదే భరోసాతో ముందుకువెళ్తాను.

# ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు!

**పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఫిబ్రవరి 7న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉభయ సభల్లో ప్రసంగించారు. మోదీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**



☞ వాజ్‌పేయి హయాంలో మూడు రాష్ట్రాలు విభజిస్తే ఎలాంటి వివాదాలు రాలేదు. కాంగ్రెస్ పార్టీ ఒక్క రాష్ట్రాన్ని విభజిస్తే నాలుగేళ్లుగా విభజన సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌ను కాంగ్రెస్ విభజించిన తీరు వల్లే ఇన్నేళ్లయినా సమస్యలు అలాగే ఉన్నాయి. తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మేం మద్దతు పలికాం.

☞ వాజ్‌పేయి ప్రభుత్వం దూరదృష్టి కారణంగా మూడు రాష్ట్రాలు విభజించినా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాలేదు. ఎవరి వాటాలు ఆయా రాష్ట్రాలకు ఇచ్చారు. కానీ ఆంధ్రప్రదేశ్ విషయంలో అలా జరగలేదు. రాజకీయ లబ్ధి కోసం పార్లమెంటు తలుపులు మూసివేసి విభజన బిల్లు ఆమోదింపజేసుకున్నారు.

☞ తమ నిర్వాకాలు బయటకు రాకుండా కాంగ్రెస్ పార్టీ ఇష్టారీతిగా వ్యవహరించింది. అప్పుడు వారు చేసిన తప్పుల వల్లనే ఈనాడు ప్రతిపక్షంలో కూర్చున్నారు.

☞ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు. కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించలేదు. తమిళనాడు, పంజాబ్, కేరళ రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యాన్ని అణచివేసింది.

☞ హైదరాబాద్‌లో ఏపీ దళిత ముఖ్యమంత్రిని రాజీవ్‌గాంధీ అవమానించారు. నీలం సంజీవరెడ్డి, అంజయ్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అవమానించింది. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ చేసిన రాజకీయ అరాచకాలు అనేకం. అలాంటివారా ఆ రాష్ట్రం గురించి మాట్లాడేది. కర్ణాటక ఎన్నికలు లేకుంటే ఆంధ్రప్రదేశ్ విభజన గురించి మల్లికార్జున ఖర్గే మాట్లాడేవారా?

☞ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కాపాడేందుకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. దీనికోసమే తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ సినిమాలు వదిలి రాజకీయ ప్రవేశం చేశారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

---

చేద్దాం. మనం డీఫోకస్ కావడం నేర్చుకున్నప్పుడే ఫోకస్ పెట్టడం సాధ్యమవుతుంది. దానివల్లే ఫలితాలు వస్తాయి.

➢ ఒకే టైం టేబుల్ 365 రోజులు పనికి రాదు. సమయానుకూలంగా మారాలి. ఒక్కోసారి అనుకోకుండా వేరే పని చేయాల్సి వస్తుంది. అలాంటప్పుడు రెండింటి మధ్య సమయం సర్దుబాటు చేసుకోవాలి తప్పితే... కొత్తగా వచ్చిపడినది చేయాలా? వద్దా? అన్న సంఘర్షణ రాకూడదు.



➢ స్నేహితులతో పోటీలకు దిగొద్దు. ఎవరి ఆలోచనలు వారివి.. ఎవరి శక్తిసామర్థ్యాలు, కుటుంబ పరిస్థితులు, కలలు వారివి. ముందు మీ శక్తి మీరు తెలుసుకోండి. దాని ప్రకారం లక్ష్యం నిర్దేశించుకోండి. దాన్ని సాధించడానికి అంతా సాయం చేస్తారు. క్రీడల్లో రాణించే వారిని ఎవరైనా డిగ్రీ గురించి అడుగుతారా? వీడికేమీ చదువురాదని తోటి మిత్రులెవరైనా అంటారా? చదువు పెద్దగా రాకపోయినా టెన్నిస్‌తో ప్రపంచస్థాయికి ఎదిగినవారు లేరా? అతను తనలోని శక్తిసామర్థ్యాలను గుర్తించి ఆ దారిలో వెళ్లడం వల్ల పైకి ఎదిగాడు. కాబట్టి మనల్ని మనం తెలుసుకోవాలి. రెండోది... పోటీకి దిగినప్పుడు ఒత్తిడి ఎదుర్కోవాల్సి వస్తుంది. అప్పుడు మనల్ని మనం చూడకుండా ఎదుటివాడిపై దృష్టి పెడతాం. అతను నాలుగు గంటలు చదువుతున్నాడని తెలిస్తే... మనమూ నాలుగు గంటలు చదవాలనుకుంటాం. మనకు తెలియకుండా అతడే మనకు మార్గదర్శిగా తయారవుతాడు. నిన్నటి కంటే ఈ రోజు రెండడుగులు ముందుకెళ్లానా? లేదా? అన్నది డైరీలో రాసుకోండి. అలా ఒకసారి ముందుకెళ్లడం నేరిస్తే... మన లోపలి నుంచి శక్తి తన్నుకొస్తుంది! అందరూ ప్రతిస్పర్థను వదిలేసి అనుస్పర్థను నేర్చుకోండి.

**–జనసందేశ్ ప్రతినిధి**

# 'పీఎన్‌బీ' పాపం కాంగ్రెస్‌దే!



పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణమంతా యూపీఏ పాలనలోనే జరిగిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అయినా కాంగ్రెస్ మాత్రం ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా ప్రచారం సాగిస్తోందనీ విమర్శించారు. యూపీఏ పాలనలోని కుంభకోణాలను ఎన్డీయే వెలికి తీస్తోందని తేల్చి చెప్పారు. పాపమంతా కాంగ్రెస్ పాలనలోనే జరిగిందన్నారు. ప్రధాన నిందితుడైన నీరవ్ మోదీ దేశం నుంచి దాటిపోయినా అతనిపై ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టిందనీ, తప్పకుండా పట్టుకుని తీరుతుందని స్పష్టం చేశారు. కుంభకోణాల సూత్రధారులకు సహకరించే కుట్రను బిజెపి చేయడం లేదనీ, దాని బదులు వారు ఎక్కడున్నా పట్టుకునేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తోందనీ వివరించారు. 'ఇలాంటి కుంభకోణాలకు కాంగ్రెస్సే పాల్పడుతుంది. అధికారాన్ని దుర్వినియోగం చేస్తుంది. వ్యవస్థల్ని మార్చేస్తుంది. నిందితులకు సహకరిస్తుంది. అదేదీ బయటపడకూడదని ప్రయత్నిస్తుంది. ఇలాంటివి బయట పెట్టడానికే మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అబద్ధాలు పదేపదే వల్లించడం కాంగ్రెస్‌కి అలవాటే. కానీ వేళ్లన్నీ ఆ పార్టీవైపే చూపిస్తున్నాయి' అని చెప్పారు. నీరవ్ దేశం విడిచి వెళ్లినంతమాత్రాన అతన్ని వదిలిపెట్టేసినట్లు కాదని స్పష్టంచేశారు. నీరవ్ నిర్వహించిన ఒక కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ హాజరయ్యారని గుర్తుచేశారు. కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ భార్యకూ పరోక్షంగా నీరవ్ సంస్థలతో సంబంధం ఉందన్నారు. గీతాంజలి జెమ్స్ విషయంలో 2013లో అభ్యంతరం లేవనెత్తిన అలహాబాద్ బ్యాంకు డైరెక్టర్‌ని రాజీనామా చేయాల్సిందిగా ఒత్తిడి తెచ్చారని చెప్పారు. జరిగిన పరిణామాలన్నీ కాంగ్రెస్‌పై వేలెత్తి చూపిస్తుంటే బిజెపిపై ఆరోపణలు గుప్పించడం హాస్యాస్పదంగా ఉందని నిర్మలా సీతారామన్ చెప్పారు.

నీరవ్ కంపెనీలతో కాంగ్రెస్‌కి ఉన్న సంబంధాలేమిటో బయటపడుతున్నాయనీ, రోజుకో కొత్తపేరు వెలుగుచూస్తోందనీ బిజెపి అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు చెప్పారు. లెక్కల్లో చూపని రూ.4.8 కోట్ల డబ్బుతో నీరవ్ నుంచి సింఘ్వి భార్య వజ్రాలు కొన్నారని ఆయన తెలిపారు.

**–జనసందేశ్ ప్రతినిధి**



పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ బకాయిలు వెంటనే చెల్లించాలని, అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని, రేషన్ కార్డ్సని అందించాలని, మామిడాల గ్రామంలో వాగుపై బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లాలో తిప్పర్తి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నల్లగొండ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నల్గొండ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నూకల నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక సాంబయ్య, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు లింగస్వామి, సయ్యద్ పాషా, పుట్టల బాలకృష్ణ, బాకీ నరసింహ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



నిజం చెప్పడానికి ఎంతో ధైర్యం ఉండాలి. నిజం ఒప్పుకోడానికి అంతకు మించిన ధైర్యం ఉండాలి. – ఆర్.కె. నారాయణ్



జనగామ జిల్లా పదాధికారుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్


మేడ్చల్ జిల్లా యాప్రాల్‌లో భారతీయ జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించిన జి.కిషన్ రెడ్డి


ఓబీసీ మోర్చా సమావేశంలో ఎన్.రాంచందర్ రావు



మహబూబ్‌నగర్ జిల్లాలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి



నిరుద్యోగుల సమస్యలపై నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో నిరాహార దీక్ష


ఖమ్మంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు


నిరుద్యోగుల సమస్యలపై హైదరాబాద్ అత్తాపూర్‌లో నిరాహార దీక్ష


వరంగల్ అర్బన్ జిల్లాలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి


మేడ్చల్ జిల్లా కేపీహెచ్బీ కాలనీలో ఛత్రపతి శివాజీ జయంతి



హైదరాబాద్ మైలార్‌దేవ్‌పల్లిలో ఛత్రపతి శివాజీ జయంతి

అజ్ఞానమే అన్ని దురదృష్టాలకు హేతువు. ఏదో ఒకటి నేర్చుకోకపోవడం కంటే అసలు పుట్టకుండా ఉండటమే మంచిది. - ప్లేటో

# సంస్కరణలకు కాంగ్రెస్ గ్రహణం

● ఏ.సూర్యప్రకాశ్, ప్రసార భారతి చైర్మన్

సార్వత్రిక ఎన్నికల్లో విజయ దుందుభి మోగించి, అధికారం చేపట్టి, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుద్దామని ఉత్సాహ పడే రాజకీయ పక్షానికి రాజ్యసభలో అడ్డంకులు ఎదురవుతున్నాయి. కీలక ఆర్థిక, రాజకీయ సంస్కరణలకు సంబంధించి లోక్ సభలో బిల్లులు నెగ్గించుకోగలుగుతున్న పాలక పార్టీలకు, ఎగువసభలో మాత్రం తరచూ చుక్కెదురవుతోంది. లోక్‌సభలో సాధారణం గానే బలం నిరూపించుకోగలుగుతున్న అధికార పార్టీ రాజ్యసభకు వచ్చేసరికి విపక్షాల ముందు తేలిపోతోంది. దేశంలో కాంగ్రెస్ ఏకపక్ష పాలన కొనసాగినన్నాళ్లు ఈ సమస్య తలెత్తలేదు. ఎప్పుడైతే కాంగ్రెసేతర పక్షాలు అధికారంలోకి వచ్చాయో సమస్యలు మొదలయ్యాయి. సుదీర్ఘకాలంగా కాంగ్రెసేతర రాజకీయ పక్షాలకు తలెత్తిన సమస్యే ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఎదుర్కొంటున్నారు. రాజ్యసభలో కీలక బిల్లులకు ఆమోదం దక్కకపోవడం సంస్కరణలకు బ్రేక్ పడుతోంది.

మరికొద్ది నెలల్లో రాజ్యసభకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో రాజ్యసభలో ప్రస్తుతం ఉన్న మూడింట ఒకవంతు సభ్యుల పదవీకాలం ముగియబోతోంది. ప్రస్తుతం బిజెపికి రాజ్యసభలో 58 మంది సభ్యుల మద్దతు ఉంది. 245 సభ్యుల రాజ్యసభలో మిత్రపక్షాలతో కలిసి బిజెపి అటుఇటుగా 80 వరకు బలం చూపించుకోగల పరిస్థితి ఉంది. ఈ దఫా జరగబోయే ఎన్నికల్లో రాజ్యసభలో బిజెపి బలం ఇనుమడిస్తుందనడంలో సందేహం లేదు. అయితే రాజ్యసభలో సాధికారికంగా బిల్లులు నెగ్గించుకోవడానికి అవసరమైన మెజారిటీ 123. ఈ దఫా ఎన్నికల్లో బిజెపి రాజ్యసభలో ఆ స్థాయి మెజారిటీ దఖలుపడదు. మొదటినుంచీ ఆర్థిక సంస్కరణలకు పెద్దపీట వేస్తూ మోదీ ప్రభుత్వం ముందుకు కదులుతోంది. 2014లో ఎన్‌డీయే అధికారంలోకి వచ్చింది మొదలు రాజ్యసభలో మోదీ తీవ్రమైన ప్రతికూలతను ఎదుర్కొంటూనే ఉన్నారు. కీలక ఆర్థిక సంస్కరణ మద్దతు కూడగట్టుకునే

**బొగ్గు గనుల (ప్రత్యేక నిబంధనలు) బిల్లు, బీమా చట్టాల (సవరణ) బిల్లు వంటి వాటి విషయంలో ఎన్‌డీయే తీవ్ర ప్రతిఘటన చవిచూసింది. సామాజికంగా, విద్యాపరంగా వెనకబడిన వర్గాలకోసం తలపెట్టిన కమిషన్ కు రాజ్యాంగబద్ధత కల్పించే క్రమంలో మోదీ ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంది.**

క్రమంలో విపక్షాల రూపంలో ఆయనకు రాజ్యసభలో తిప్పలు ఎదురయ్యాయి. బొగ్గు గనుల (ప్రత్యేక నిబంధనలు) బిల్లు, బీమా చట్టాల (సవరణ) బిల్లు వంటి వాటి విషయంలో ఎన్‌డీయే తీవ్ర ప్రతిఘటన చవిచూసింది. సామాజికంగా, విద్యాపరంగా వెనకబడిన వర్గాలకోసం తలపెట్టిన కమిషన్ కు రాజ్యాంగబద్ధత కల్పించే క్రమంలో మోదీ ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంది. రాజ్యసభ పలు సవరణలు సూచించడంతో ఓబీసీ బిల్లు జనవరిలో లోక్‌సభకు తిరిగి వచ్చింది. మోదీ ప్రభుత్వం ఆ బిల్లును లోక్‌సభలో తిరిగి ప్రవేశపెట్టింది. రాజ్యసభలో సూచించిన సవరణలన్నింటినీ తిరస్కరించాలని తమ సభ్యులకు నిర్దిష్ట దిశానిర్దేశం చేసింది. ఈ రకంగా ఉభయసభల మధ్య వివిధ బిల్లులు గోడకు కొట్టిన బంతుల్లా అటు ఇటు తిరుగుతున్న పరిస్థితి పాలన సంస్కరణలను అటకెక్కిస్తోంది.

ముమ్మార్లు తలాక్ బిల్లును లోక్‌సభ 2017 డిసెంబరు 28న ఆమోదించింది. అయితే రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ ఆ బిల్లుపై అనేక అభ్యంతరాలు లేవనెత్తింది. ఆ బిల్లును 'సెలక్ట్ కమిటీ'కి పంపాలని గట్టిగా పట్టు పట్టింది. దేశ సామాజిక వికాసానికి అత్యంత అవసరమైన రెండు కీలకమైన పాలన సంస్కరణలు ప్రభుత్వానికి రాజ్యసభలో మెజారిటీ లేని కారణంవల్ల మూలనపడ్డాయి. నిజానికి ఇది తీవ్రంగా ఆందోళన చెందాల్సిన పరిస్థితి. దేశ సామాజిక, ఆర్థిక వికాసానికి చట్టసభలు బాటలు పరుస్తాయి. అయితే రాజకీయ కారణాలతో అత్యంత అవసరమైన బిల్లులకూ మోకాలడ్డి, వెనక్కి తిప్పికొడుతున్న సంస్కృతి దేశాన్ని వెనక్కిలాగుతుందనడంలో సందేహం లేదు. ■




ఫిబ్రవరి 17న మహబూబ్‌నగర్‌లో బిజెపి కార్యకర్తల సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పద్మజా రెడ్డి, పడాకుల బాలరాజు, బురుజు రాజేందర్ రెడ్డి, ఎగ్గని నర్సిములు, రాములు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తమలో తమకు అభిప్రాయ భేదాలుంటే ఆ ఇంట్లో వాళ్ళు ఒకటిగా కలిసి ఉండలేరు. – అబ్రహాం లింకన్

## పశ్చిమాసియా దేశాల పర్యటన:

# మోదీ సఫల దౌత్యనీతికి నిదర్శనం

• కిశోర్

ఇజ్రాయిల్, పశ్చిమాసియా దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఇటీవలి కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయిల్ పర్యటించి పాలస్తీనాకు వెళ్లకపోవడంతో గల్ఫ్ దేశాలతో భారత్ సంబంధాలపై ప్రభావం చూపుతుందన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ ప్రధానమంత్రి నేతృత్వంలోని భారత్ ఇజ్రాయిల్‌తో ఎంత సుదృఢమైన బంధం ఏర్పర్చుకుంటుందో.. ఇజ్రాయిల్ బద్ధ శత్రువులైన గల్ఫ్ దేశాలతోనూ అంతే బలమైన బంధాలను కొనసాగిస్తోంది. ఇది మోదీ విదేశాంగ విధానం సాధించిన విజయం.

ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మన దేశంలో పర్యటించిన కొన్ని రోజుల తర్వాత పశ్చిమాసియా దేశాలు పాలస్తీనా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఓమాన్‌లకు వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అద్భుత ఆదరణ లభించింది. గల్ఫ్ దేశాలు అడుగుడుగునా మోదీకి బ్రహ్మరథం పట్టాయి. ఇది మోదీ సఫల దౌత్యనీతికి అద్దం పడుతోంది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపర్చుకోవడమే లక్ష్యంగా సాగిన ఈ పర్యటన విజయవంతమైంది.

మోదీ ప్రభుత్వం గల్ఫ్, పశ్చిమాసియా దేశాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందనడంలో సందేహం లేదు. ఈ ప్రాంతాల్లో దాదాపు 90 లక్షల మంది ప్రవాస భారతీయులు నివసిస్తున్నారు. అందుకే 2015 తరువాత ఈ ప్రాంతంలో పర్యటించడం ఇది అయిదో సారి. అంతేకాదు మోదీ యూఏఈలో పర్యటించడం ఇది రెండోసారి. పాలస్తీనాను సందర్శించిన మొదటి ప్రధానిగానూ మోదీ ఘనత వహించారు. ఈ పర్యటనలో జోర్డాన్ రాజు రెండో అబ్దుల్లాను కలుసుకోవడం విశేషం.

పాలస్తీనా అధ్యక్షుడు మొహమూద్ అబ్బాస్‌తో చర్చలు జరిపి పాలస్తీనా అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. రెండు దేశాల మధ్య బలోపేతమవుతున్న స్నేహబంధానికి నిదర్శనంగా ఆరు ఒప్పందాలు కుదిరాయి. అంతేకాదు పాలస్తీనా అత్యున్నత పురస్కారం "గ్రాండ్ కాలర్ ఆఫ్ ది స్టేట్ ఆఫ్ పాలస్తీనా"ను ప్రధాని నరేంద్ర మోదీకి ప్రదానం చేశారు. స్వల్పకాలంలోనే బద్ధశత్రువులైన రెండు దేశాల మనసులు చూరగొనడం మోదీకే చెల్లింది.



యూఏఈ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ రశీద్ అల్ మక్తూమ్‌తోను, అబూధాబి యువరాజు షేక్ మొహమ్మద్ బిన్ జయేద్ అల్‌నహ్యాన్‌తో చర్చలు జరిపారు. దుబాయ్‌లో వరల్డ్ గవర్నమెంట్ సమిట్‌లో ప్రసంగించారు. ఈ సమిట్‌లో భారతదేశం గౌరవ అతిథిగా పాలుపంచుకుంది. యూఏఈ, అరబ్ ప్రాంతాల వివిధ కంపెనీల సీఏఓలతో సమావేశమై భారత్‌లో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించారు. అబుదాబిలో హిందూ దేవాలయానికి మోదీ శంకుస్థాపన చేశారు. మస్కట్‌లో ఓ పురాతన శివాలయంలో పూజలు చేశారు. ఓమాన్ సుల్తాన్ సహా పలువురు ఉన్నత స్థాయి వ్యక్తులతో మోదీ భేటీ అయ్యారు. ఈ పర్యటనలో భాగంగా రక్షణరంగ సహకారం సహా ఎనిమిది ఒప్పందాలపై రెండు దేశాలు సంతకాలు చేశాయి. ఈ పర్యటన సందర్భంగా దుబాయ్, మస్కట్‌లో జరిగిన ప్రవాసీ భారతీయుల సమావేశంలో మోదీకి విశేష ఆదరణ దక్కింది. మోదీ వెళ్లిన ప్రతిచోటు 'నమో' నినాదాలు మిన్నంటాయి. అన్నింటి కన్నా ముఖ్యమైన విషయమేమిటంటే ముస్లిం దేశాధినేతలు సైతం జైశ్రీరాం అంటూ నినాదాలు ఇవ్వడం అంతర్జాతీయంగా భారత దేశ ప్రాధాన్యత, ప్రతిష్ఠ పెరుగుతుందనడానికి సంకేతం. ■

### పాలస్తీనాతో ఒప్పందాలు

- పాలస్తీనాలో ఇండియా-పాలస్తీన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపన
- ఇండియన్ పాలస్తీన్ సెంటర్ ఫర్ ఎంపవరింగ్ విమెన్ "తురాతీ" నిర్మాణం
- రామల్లాలో నేషనల్ ప్రింటింగ్ ప్రెస్ స్థాపన
- పాలస్తీనాలో పలు విద్యాసంస్థల నిర్మాణం

### ఓమాన్‌తో ఒప్పందాలు

- పౌర, వాణిజ్య సంబంధ అంశాలలో న్యాయ/శాసన సంబంధమైన, ఇంకా న్యాయబద్ధమైన సహకారం కోసం ఒప్పందం
- దౌత్యపరమైన పాస్‌పోర్ట్‌దారులకు, ప్రత్యేకమైన పాస్‌పోర్ట్‌దారులకు, సేవా సంబంధమైన పాస్‌పోర్ట్‌దారులకు, ఇంకా ఆధికారిక పాస్‌పోర్ట్‌దారులకు పరస్పర వీసా మినహాయింపు అంశం పై ఒప్పందం
- ఆరోగ్య రంగంలో సహకారం
- అంతరిక్షాన్ని శాంతియుతంగా ఉపయోగించుకోవడంలో సహకారం
- ఓమాన్ డిప్లొమాటిక్ ఇన్‌స్టిట్యూట్, భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ఫారిన్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్‌కు మధ్య సహకారం
- ఇన్‌స్టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ ది ఎనలైజెస్, నేషనల్ డిఫెన్స్ కాలేజ్ సల్తనత్ ఆఫ్ ఓమాన్ మధ్య సహకారం
- ఓమాన్, భారత్ మధ్య పర్యాటక రంగంలో సహకారం
- సైనిక పరమైన సహకారం

# వరుస చేరికలతో బిజెపిలో జోష్

బిజెపిలో వరుస చేరికలు ఊపందుకుంటున్నాయి. ఫిబ్రవరి 7న తెలంగాణ మాదిగ విద్యార్థి మరియు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జాక్ నాయకుడు అంజిబాబు రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మన్ మాట్లాడుతూ... తెలంగాణ కోసం ప్రాణత్యాగాలకు పాల్పడ్డ అమరులకు త్యాగాలే మిగిలాయని, ద్రోహులు మాత్రం భోగాలు అనుభవిస్తున్నారని విరుచుకుపడ్డారు.




దళిత సంఘాలు ఉద్యమించి పోరాడి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం సాధిస్తే... నాలుగేళ్లు అవుతున్నా టీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ఇంతవరకు ఆ చట్టానికి విధి విధానాలు రూపొందించడంలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లుతున్నాయని వాపోయారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వని కేసీఆర్.. తన కుటుంబంలో మాత్రం రాజకీయ ఉద్యోగాలు నింపుకొన్నారని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్‌ది అంబేద్కర్‌ను రెండు సార్లు ఓడించిన చరిత్ర అని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతనే అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చిందని గుర్తు చేశారు. టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ తీవ్ర అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయి దేశాన్ని లూటీ చేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేలా బిజెపిని బలోపేతం చేస్తున్నామని, 2019 ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఓయూ జాక్ నేత అంజిబాబుతో పాటు భారీ ఎత్తున విద్యార్థులు, తుంగతుర్తి ప్రాంతం నుంచి వచ్చిన వందలాది మంది యువత బిజెపిలో చేరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, డా॥ మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వై.గీత, రాష్ట్ర కార్యదర్శులు శేరి నర్సింగారావు, పాపారావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నూకల నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇక ఫిబ్రవరి 9న ఆదిలాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్, తాండూరు నుంచి పలువురు నేతలు, భారీ ఎత్తున కార్యకర్తలు రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మన్ మాట్లాడుతూ... ప్రజలు టీఆర్ఎస్ ప్రభుత్వ పాలన పట్ల విసిగిపోయారని, పది సంవత్సరాల కాంగ్రెస్ అవినీతి పాలనను అసహ్యించుకున్నారని వ్యాఖ్యానించారు. ప్రజల్ని వంచించడంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందేనని విమర్శించారు.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో భారీ భూ కుంభకోణం జరిగిందని పత్రికల్లో వచ్చేవరకు ప్రభుత్వానికి కూడా తెలియదని నాలుగు సంవత్సరాల నుంచి టీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేస్తుందని లక్ష్మన్ నిలదీశారు. కాంగ్రెస్ అవినీతిలో కూరుకుపోయి దేశాన్ని దోచుకుందని, టీఆర్ఎస్ కుటుంబ పాలనలో కూరుకుపోయిందని విరుచుకుపడ్డారు.


మహిళల బట్టలూడదీసి బతుకమ్మ ఆడించిన నిజాం నవాబును ముఖ్యమంత్రి కీర్తిస్తూ ఉంటే తెలంగాణ సమాజం రగిలిపోతుందని అన్నారు. కశ్మీర్‌ను బలవంతంగా భారత్‌లో కలిపారని టీఆర్ఎస్ నేతలు మాట్లాడటం చూస్తే ఈ దేశం పట్ల వారి నిబద్ధత ఏంటో తేటతెల్లం అవుతుందన్నారు.

బిజెపిలో చేరిన వారిలో ఆదిలాబాద్ జిల్లా అసిఫాబాద్‌కు చెందిన టీఆర్ఎస్ నేత, జెడ్పీటీసీ రాము నాయక్, శాంతాపూర్ సర్పంచ్ విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు పుండాలిక్, అమర్‌సింగ్, వెంకట్‌రావుతో పాటు దాదాపు 400 మంది ఉన్నారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ నేత, మునిసిపల్ కౌన్సిలర్ కిరణ్ కుమార్, తాండూరుకు చెందిన టీడీపీ నేత, మాజీ మునిసిపల్ చైర్మన్ సత్తయ్య గౌడ్, యాలాల మండల్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నేత చందర్ నాయక్ బిజెపిలో చేరారు.

ఇక ఫిబ్రవరి 4న వనపర్తి జిల్లాకు చెందిన ఎన్నారై కొత్త అమరేందర్ రెడ్డి పెద్ద సంఖ్యలో అనుచరులతో సహా పార్టీలో చేరారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోతుకుంట మాజీ సర్పంచ్ పాక పుల్లయ్య, లింగస్వామి వారి అనుచరులతో సహా బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు శేరి నర్సింగ్‌రావు, పాపారావు, వనపర్తి జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పి.వి.శ్యాంసుందర్ రావు, జిల్లా ఇంచార్జ్ వేముల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇవే కాకుండా జిల్లాల్లోనూ పెద్ద సంఖ్యలో ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు బిజెపిలో చేరుతున్నారు. వరుస చేరికలు పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి.


–జనసందేశ్ ప్రతినిధి





















ప్రపంచాన్ని జయించాలంటే శక్తిమంతమైన ఆయుధం చదువొక్కటే. - నెల్సన్ మండేలా

తత్వజ్ఞానం శ్రేష్ఠమైనదే అయినా జీవితంలో దాని సాక్షాత్కారం లేకపోతే నిరుపయోగం. - దత్తోపంత్ ఠేంగ్డేజీ

ఏకాత్మత

# ప్రాథమిక ప్రాధాన్యత రాజ్యానిది కాక మరెవరిది!

● శివరాం

సంఘర్షణ సహజం అని భావించి, దాని ఆధారంగా వర్గ సంఘర్షణను కూడా సిద్ధాం తీకరించి పాశ్చాత్యులు పొరబడ్డారు. వర్గాలు సమాజంలో ఉంటాయి. ఇక్కడా మనకు కులాలు ఉండేవి. కాని ఒక కులానికి మరో దానికి మధ్య సంఘర్షణ ప్రాథమిక భావనగా ఉంటుందని మనం ఎన్నడూ అనుకోలేదు. నాలుగు కులాలు విరాట్ పురుషుని విభిన్న అంగాలే అని మన భావన.

విరాట్ పురుషుని శిరస్సు నుండి బ్రాహ్మణులు, బాహువుల నుండి క్షత్రియులు, ఉదరం నుండి వైశ్యులు, కాళ్ళ నుండి శూద్రులు వచ్చినట్లు చెప్పారు. ఈ భావనను విశ్లేషిస్తే ఒకే విరాట్ పురుషుని తల, చేతులు, పొట్ట, కాళ్ళ మధ్య సంఘర్షణ తలెత్తగలదా అనే ప్రశ్న ఎదురవుతుంది. సంఘర్షణే ప్రాథమికమైతే శరీర నిర్వహణ కుదరదు. ఒకే శరీరానికి చెందిన విభిన్న అవయవాల మధ్య సంఘర్షణకు తావు లేదు.

సంఘర్షణ భావాలకు విరుద్ధంగా "ఒక మనిషి'' మన ఎదుట ఉన్నాడు. ఈ అవయవాలు ఒక దానికొకటి పరిపూరకములే గాక ప్రత్యేక ఐక్యత కూడా ఉంది. ఆసక్తి గుర్తింపు, స్థానం గుర్తింపు పూర్తిగా ఉంది. ఈ పునాదే కుల వ్యవస్థకు మూలాధారం.

ఈ భావనను సజీవంగా నిల్పుకోకపోతే పరిపూరకాలు కావడానికి బదులు కులాలు సంఘర్షిస్తాయి. అప్పుడది వక్రగతి క్రమబద్ధత లేని, ప్రణాళిక లేని ఏర్పాటు. వాస్తవానికి ఇదే నేటి మన సమాజ పరిస్థితి. ఇలాంటి క్షీణత విభిన్న కారణాల వల్ల సమాజంలోని వివిధ సంస్థల్లో చోటు చేసుకోవచ్చు.

ఒక సమాజ ఆత్మ దుర్బలమైతే దాని వివిధ అంగాలు బలహీన పడి అసమర్థం అవుతాయి. ఒక ప్రత్యేక సంస్థ నిరుపయోగము, లేదా హానికరం కూడా కావచ్చు. స్థల, కాల, పరిస్థితులను బట్టి అవసరం, ప్రయోజకత్వమే కాక ఓ ప్రత్యేక సంస్థా మారిపోవచ్చు. ఒక సంస్థ ప్రస్థుత స్థితిని పరిశీలించేప్పుడు ఐక్యతాభావంతో పరస్పర పరిపూరకమై ఆ సమయంలో అదెలా ఉండాలి అనే ఆలోచన మాత్రమే సరైన ప్రవర్తనకు ప్రమాణం కాగలదు.

అంతిమంగా కుటుంబం, సముదాయం, వర్తక సంఘం, గ్రామ పంచాయతి, జన పథము, రాజ్యము తదితర సంస్థలు ఒక జాతికి, అలాగే మానవజాతికి వివిధ అంగములు. అవి పరస్పరాధారితాలు, మౌలికంగా పరిపూరకాలు. వీటి అన్నింటిలోను ఐక్యతాభావం ఉండాలి. ఇందుకోసమే వాటిలో సంఘర్షణకు బదులు పరస్పరాశ్రయ ధోరణి ఉండాలి. అనేక సంస్థలలో ఒకటైన రాజ్యం ముఖ్యమైనదే కాని మిగతా అన్నింటినీ మించినది కాదు.

రాజ్యం సమాజానికి పర్యాయపదమని దాదాపు ప్రతి ఒక్కరూ అనుకోవడమే ఈనాటి ప్రపంచ సమస్యల ప్రధాన కారణాల్లో ఒకటి. రాజ్యం సమాజానికి ఏకైక ప్రతినిధి అని వారు ఆచరణలో భావిస్తారు. రాజ్యం అధిపతి అవుతుండగా మిగతా సంస్థల ప్రభావం మెల్లగా క్షీణత నొంది అధికారాలన్నీ క్రమంగా రాజ్యంలో కేంద్రీకృతం అవుతాయి.

రాజ్యం జాతి ఏకైక ప్రతినిధి అని మనం భావించలేదు. రాజ్యం విదేశీయుల హస్తగతమైనా కూడా మన జాతీయ జీవనం నిరాటంకంగా కొనసాగింది. స్వాతంత్ర్యం కోల్పోగానే పారశీక జాతి ముగింపునకు వచ్చింది. మనదేశంలోని వివిధ ప్రాంతాల్లో అప్పుడప్పుడూ విదేశీ పాలనలు ఉండేవి. ఆ కాలంలో దిల్లీ పీఠాన్ని పఠానులు పట్టుకున్నారు. ఆ తరువాత తురకలు, మొగలాయిలు. ఆంగ్లేయులు కూడా తమ పాలన సాగించారు. ఐనప్పటికీ రాజ్యం కేంద్రం కానందున మన జాతీయ జీవనం నడిచింది. రాజ్యమునే జాతి కేంద్రంగా మనం భావించి ఉండుంటే ఒక జాతిగా మనం ఏనాడో అంతరించి పోయుండే వాళ్ళం. పిల్లలకు చెప్పే ఓ కథలో దయ్యం చిలుకలోకి చేరింది. దాన్ని చంపితే చిలుకా చస్తుంది. తమ జీవనాన్ని రాజ్యంలో కేంద్రీకృతం చేసిన జాతులు రాజ్యం అంతరించిపోగానే అంతరించాయి. మరోవైపు రాజ్యం తమ జీవనానికి కేంద్రం కాదని భావించిన జాతి రాజకీయ అధికారం బదిలీ అయినా కూడా బ్రతికుంది. అయితే దీని ప్రభావాలు దీనికున్నాయి.

మన గ్రామ పంచాయతీలు దిల్లీ పీఠాన్ని కూడా నిర్లక్ష్యం చేసేంత బలంగా ఉండేవని, స్వర్గీయ అంబేద్కర్ చెప్పారు. జాతిజీవనం రాజ్యం మీద ఆధారపడి లేదన్న భావనలో పడి రాజ్యం పట్ల మనం చూపవలసినంత జాగరూకతను చూపలేకపోయాం. అది కేంద్రం కాకపోయినా కనీసం శరీరంలో ఒక అవయవం మాదిరి రాజ్యం కూడా జాతి అవసరాలను తీరుస్తున్న ఒక ముఖ్యమైన సంస్థ అని మనం మర్చి పోయాం. పెద్దహాని లేకుండా వెంట్రుకను పెరకవచ్చు. కాని వెంట్రుకతో పాటు కొంత చర్మాన్ని కూడా తీస్తే, మరికొంత ముందుకుపోయి తలను కూడా తెగేస్తే, అప్పుడు దేహానికి ఎంతో నష్టం. కనుక దేహాన్ని రక్షించుకు తీరాలి. శరీరంలోని అవయవాలు అన్నీ పూర్తిగా ఆవశ్యకం కాకపోయినా వాటిలో ప్రతిదీ ఒక ముఖ్యమైన అవసరాన్ని తీరుస్తుంది. ఆ మాదిరే రాజ్యాన్ని కూడా ఒక జాతి జీవనంలో ముఖ్యమైనదని భావించి ఉడాల్సింది. ఈ దిశగా కృషిచేసిన వారూ ఉన్నారు. ఈ కారణంగానే రాజ్యాన్ని స్థాపించమని శివాజీ గురువైన సమర్థ రామదాస స్వామి శివాజీకి సూచించారు. ధర్మం తన శక్తిని తాను సంపాదించుకుంటుంది. జీవితంలో ధర్మం ముఖ్యం. స్వయంగా తనను అనుసరిస్తూ యాచకుడై ధర్మాన్ని వ్యాప్తి చేయమని రామదాస స్వామి శివాజీకి బోధించియుండవచ్చు. కానీ, రాజ్యం కూడా సమాజానికి ముఖ్యమైన సంస్థ కనుక రాజ్య పాలన చేయమని ఆయన శివాజీకి ప్రేరణ నిచ్చారు.

ఏదేమైనా ఒకదాన్ని ముఖ్యమైనది అనడం అది సర్వోన్నతమైనది అని చెప్పడం కన్నా భిన్నమైనది. రాజ్యం సర్వోన్నతం కాదు. రాజ్యం ప్రాథమికంగా ముఖ్యమైనది కాకపోతే మరి ఏది ముఖ్యం? చూద్దాం!■

సైద్ధాంతిక విషయాలు

# పశ్చిమ దేశ విధానాలు మనకు నప్పవు!


**పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ – ఎ ప్రొఫైల్ గ్రంథంలోంచి..**

జీవితాదర్శాలే కాక, కాలమాన పరిస్థితులు భిన్నంగా ఉండడం వల్ల మన ఆర్థికాభివృద్ధి పశ్చిమ దేశాల పద్ధతికి భిన్నంగా ఉండాలి. కాని మనం మార్షల్, మార్క్స్ ఆలోచనలకు బందీలైపోయాం. వారు చర్చించిన ఆర్థిక సూత్రాలు శాశ్వతమైనవనుకుంటాం. కొన్ని వ్యవస్థల మీద ఆధారపడి ఉన్నాం అనుకునే వారు కూడా తమ పరిధి నుంచి బయట పడలేక పోతున్నారు. పశ్చిమ దేశాలు ఆర్థికంగా అభ్యున్నతి సాధించినందు వల్ల ఆ ఉత్పత్తి వ్యవస్థ ఉత్తమమైందని గుడ్డిగా నమ్ముతుంటాం. పశ్చిమ దేశాల ఆర్థిక సూత్రాలను చూసి మురిసిపోతుంటాం. దాన్నుంచి బయటపడం. ఆర్థిక సూత్రాలు స్థల కాలాదులకు అతీతమైనవి ఉండొచ్చు. కాని వీటి నాణ్యతను గమనించడం లేదు. మన ఆర్థికవేత్తలు పశ్చిమ దేశాల ఆర్థిక విధానాల్లో నిష్ణాతులు కావచ్చు. కాని ఇవి భారత ఆర్థిక వ్యవస్థకు నప్పుతాయని వారెవరూ రుజువు చేయలేదు.

ఆస్తి హక్కు కానీ మరేదైనా కాని శాశ్వతం కాదు. ఆ హక్కులన్నీ సమాజం ప్రయోజనం మీద ఆధారపడ్డవే. నిజానికి సామాజిక బాధ్యతలు నిర్వర్తించడానికే ఈ హక్కులు కల్పించారు. సమాజాన్ని సంరక్షించాల్సిన బాధ్యత ఉండడంతోనే సైనికుడికి ఆయుధాలు ఉంచుకునే హక్కు ఇచ్చారు. అందువల్ల ఏ హక్కులనైనా కాలానుగుణంగా నిర్వచించాల్సిందే. సమాజానికి అతీతంగా ఆస్తి హక్కు కూడా ఉండదు.

### యాజమాన్య హక్కు

యాజమాన్య హక్కుకు నిర్దిష్టమైన పరిమితులు, కచ్చితమైన ప్రయోజనాలూ ఉంటాయి. ఇవి కాలాన్ని బట్టి మారుతూ ఉంటాయి. అందువల్ల వ్యక్తి హక్కులు, సమాజ హక్కుల మధ్య గొడవలో మనం సతమతం కాం. మన దృష్టిలో రాజ్య వ్యవస్థే సర్వస్వం కాదు. వ్యక్తి, కుటుంబం, సమూహం, రాజ్య వ్యవస్థ అన్న వాటి ద్వారా సమాజం అంటే ఏమిటో ఒక అభిప్రాయం కలిగి ఉంటాం. మన ఆకాంక్షలను వ్యక్తీకరిస్తాం. ఈ దేశంలో ఉమ్మడి కుటుంబం ఆచరణీయమైన విభాగం. వ్యక్తిలో



మనం సమాజ లక్ష్యాన్ని దర్శిస్తాం. అందుకే ప్రతి వ్యక్తికి సంపాదించే హక్కు ఉన్నా యాజమాన్య హక్కు కుటుంబానికే ఉంటుంది. సంపదను కుటుంబ సంక్షేమానికే వినియోగిస్తాం. గాంధీజీ, గురూజీ మొదలైన వారు అందుకే ధర్మ కర్తృత్వం ప్రాశస్త్యాన్ని ప్రస్తావించారు.

### కార్మికుల యాజమాన్య హక్కు

ఒక కంపెనీలో వాటాలు ఉన్న వారికి ఆ కంపెనీ లాభాలతో తప్ప కంపెనీకి సంబంధించిన ఇతర అంశాలతో ఎలాంటి సంబంధమూ ఉండదు. కాని ఆ కంపెనీ, లేదా పరిశ్రమలో పని చేసే కార్మికులకు, యంత్రాలు నడిపే వారికి, ఉత్పత్తి చేసే వారికి ఆ సంస్థ లాభాలు సంపాదించడానికి కారకులయ్యే వారు మాత్రం పరాయి వారిగానే మిగిలి పోతారు. ఇలాంటి భావన సవ్యమైంది కాదు. అందుకే వాటాదార్లతో పాటు కార్మికులకు కూడా యాజమాన్య హక్కు ఉండాలి. యాజమాన్యానికి సమకూరే లాభాల్లో వాటా ఇవ్వాలి.

### ఆహార హక్కు

“తమ తిండి తామే సంపాదించుకోవాలి” అన్న నినాదం ఈ రోజుల్లో తరచుగా వింటూ ఉంటాం. సాధారణంగా కమ్యూనిస్టులు ఈ మాట చెప్తూ ఉంటారూ. పెట్టుబడిదార్లు కూడా దీనితో విభేదించరు. ఈ రెండు వర్గాల మధ్య తేడా ఏమైనా ఉంది అనుకుంటే ఎవరు ఎంత సంపాదించాలన్న విషయంలోనే. ఉత్పత్తికి పెట్టుబడి, నిర్వహణ ప్రధానమైనవి కనక ఉత్పత్తిలో తమకు పెద్ద వాటా దక్కాలని పెట్టుబడిదార్లు అనుకుంటారు. అది తమ హక్కు అనుకుంటారు. మరోవైపు కమ్యూనిస్టులు ఉత్పత్తిలో శ్రమదే ప్రధాన పాత్ర అని వాదిస్తారు. అందువల్ల కార్మికులకే ప్రధాన వాటా దక్కాలనుకుంటారు. ఈ రెండు వాదనలూ సరైనవి కావు.

ఆహార హక్కు జన్మ హక్కు. విద్య, శిక్షణ వల్ల సంపాదించే సామర్థ్యం వస్తుంది. సమాజంలో సంపాదించని వారికి కూడా ఆహార హక్కు ఉండాలి. శిశువులు, వయో వృద్ధులు, రోగగ్రస్థులు, అశక్తులు మొదలైన వారి సంక్షేమ బాధ్యత సమాజం మీద ఉంటుంది. దాదాపు అన్ని సమాజాలూ ఈ బాధ్యత నిర్వర్తిస్తుంటాయి. ఈ బాధ్యతను ఏ మేరకు నిర్వర్తిస్తున్నారు అన్న దాన్ని బట్టే ఆ సమాజ సాంస్కృతిక అభ్యున్నతి ఆధారపడి ఉంటుంది.

### ఆహారం–స్వేచ్ఛ

దిగుమతుల ద్వారా మనం కష్టాల నుంచి గట్టెక్కవచ్చు. కాని అందరికీ ఆహారం అన్న సమస్యను దేశంలో ఆహారోత్పత్తిని పెంచడం ద్వారానే పరిష్కరించవచ్చు. ఈ విషయంలో మనం చేయవలసినంత చేయలేదు అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో ప్రభుత్వాలు విఫలమయ్యామన్నది సాధారణంగా వినిపించే అభిప్రాయం. కాలం గడుస్తున్న కొద్దీ మనం అంతకంతకూ విదేశాల మీద ఆధారపడుతున్నాం. విదేశీ వనరుల మీద ఆధారపడడం వల్ల మనం శక్తిహీనుల మవుతాం.

### ఆర్థిక ప్రజాస్వామ్యం

అందరికీ ఓటు హక్కు అన్నది ప్రజాస్వామ్యానికి మూల కేంద్రం అయితే అందరికీ పని అన్నది ప్రజాస్వామ్యానికి కొలమానం. పని చేసే హక్కు అంటే కమ్యూనిస్టు దేశాల మాదిరిగా బానిసలుగా పని చేయడం కాదు. మనిషికి పని జీవనోపాధి కల్పించడమే కాక ఏ పని చేయాలో నిర్ణయించుకునే హక్కు ఉండాలి. పని చేసినందువల్ల ఒక వ్యక్తికి జాతీయాదాయంలో సముచిత వాటా దక్కకపోతే అతను నిరుద్యోగిగా ఉన్నట్టే. ఈ దృష్టితో చూస్తే కనీస వేతనం, సామాజిక భద్రత అవసరం. ■




# జమ్మూ కశ్మీర్‌లో మళ్లీ ఉగ్రదాడులు ఎందుకు పెరుగుతున్నాయి?

• రాకా

జమ్మూ కశ్మీర్‌లో వరుసగా ఉగ్రవాద దాడులు పెరుగుతున్నాయి. మరోసారి పాకిస్థాన్ ఆ రాష్ట్రంలో ఆరిపోతున్న అలజడి మంటకు మరి కాసింత ఆజ్యం పోసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యాన్ని అర్థం చేసుకోవడం అవసరం

నిజానికి 2017 ఆరంభంలో పైచేయిలో ఉన్న ఉగ్రవాదం ఆ ఏడాది చివరికి గణనీయంగా తగ్గుముఖం పట్టింది. దాదాపు 200 మందికి పైగా ఉగ్రవాదులను భద్రతా దళాలు హతం చేశాయి. స్థానికంగా ఉగ్రవాద సంస్థల్లో చేరే వారి సంఖ్య చాలా పడిపోయింది. ప్రభుత్వం ఉగ్రవాద సంస్థలకు, వాటి వత్తాసుదారులకు హవాలా రూట్‌లో ధనసాయం అందకుండా కట్టుదిట్టమైన చర్యలను తీసుకుంది.

అయినా ఇటీవలి కాలంలో జమ్మూలోని సుంజువా, శ్రీనగర్‌లో సీఆర్‌పీఎఫ్ క్యాంప్ వంటి వాటిపై దాడులు జరిగాయి. ఈ దాడులు చేసింది స్థానిక ఉగ్రవాదులు కారు. వీరంతా పాకిస్థాన్ నుంచి వచ్చిన వారు. పాకిస్థాన్‌లో ప్రస్తుతం జూన్‌లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌ను ఎన్నికల ఇష్యూగా మార్చడం ద్వారా అక్కడ సైన్యం, రాజకీయ పార్టీలకు చాలా లాభం ఉంటుంది. సరిహద్దులపై దాడులు చేయడం, నియంత్రణ రేఖపై కాల్పులు జరపడం, మరోవైపు ఉగ్రవాద చర్యలకు పాల్పడటం స్థానిక ఇష్యూలకు పక్కన బెట్టడానికి రాజకీయ పార్టీలకు, తెరవెనుక ఆడించే సైన్యానికి చాలా ఉపయోగకరం.

మరోవైపు దక్షిణాసియాలో చైనా మరింత క్రియాశీలం కావడం, పాకిస్థాన్ విషయంలో రష్యా అస్పష్ట వైఖరిని అవలంబించడం పాకిస్థాన్‌కు కలిసి వస్తున్నాయి. అఫ్ఘనిస్తాన్ విషయంలో అమెరికా ఒత్తిడిని తట్టుకునేందుకు పాకిస్థాన్ తన తూర్పు సరిహద్దుల్లో అలజడి సృష్టించి, దాన్ని సాకుగా చూపి, తన సైన్యాన్ని అఫ్గన్ సరిహద్దుల నుంచి పక్కకు తప్పించే ప్రయత్నం చేస్తోంది. కశ్మీర్‌లో అలజడి ఉంది కాబట్టి తన సైన్యాన్ని తరలించాల్సి వచ్చిందని, అందుకే అఫ్గనిస్తాన్‌పై దృష్టి పెట్టలేక పోతున్నామని నచ్చచెప్పడానికి ప్రయత్నం చేస్తోంది. చైనా తోడ్పాటుతో అమెరికా ఒత్తిడులను తట్టుకునే ప్రయత్నాల్లో భాగంగా మనపై దాడులు పెంచడం జరుగుతుంది.

భారత్‌పై ఒత్తిడి పెంచేందుకు చైనా కూడా మంచు కరిగిన తరువాత డోక్లామ్ 2కి పాల్పడే అవకాశాలున్నాయి. భారత్ దృష్టిని మరలించేందుకు ఈ దాడిని చైనా ఉపయోగించవచ్చు. మరోవైపు ఈ పరిస్థితులను ఉపయోగించి పాకిస్థాన్ జమ్మూ కశ్మీర్‌లో వేడిని పెంచేందుకు ప్రయత్నిస్తుంది. ఈ నేపథ్యంలో జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద దాడులు రాబోయే రోజుల్లో పెరిగే సూచనలున్నాయి. నియంత్రణ రేఖ, అంతర్జాతీయ సరిహద్దుల వద్ద కూడా పాకిస్థాన్ దాడులు పెరిగే అవకాశాలున్నాయి.


**పాకిస్థాన్‌లో జూన్‌లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌ను ఎన్నికల ఇష్యూగా మార్చడం ద్వారా అక్కడ సైన్యం, రాజకీయ పార్టీలకు చాలా లాభం ఉంటుంది. సరిహద్దులపై దాడులు చేయడం, నియంత్రణ రేఖపై కాల్పులు జరపడం, మరోవైపు ఉగ్రవాద చర్యలకు పాల్పడటం స్థానిక ఇష్యూలకు పక్కన బెట్టడానికి రాజకీయ పార్టీలకు, తెరవెనుక ఆడించే సైన్యానికి చాలా ఉపయోగకరం.**

ఈ నేపథ్యంలోనే భారత సేనలు సరిహద్దు వెంబడి పాక్ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయి. పలు చోట్ల మన సైన్యం పాకిస్థాన్ కన్నా అనుకూల పరిస్థితుల్లో ఉంది. దీని వల్ల పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో సరకు రవాణాను, సైన్యం కదలికలను నియంత్రించేందుకు, పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచేందుకు వీలుపడుతుంది. ఉదాహరణకు పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని నీలమ్ లోయలో లిపి నుంచి కేల్ వరకూ ఉన్న మార్గాలపై దాడులు చేయడం ద్వారా పాక్ సైన్యం సరకు రవాణా వ్యయాన్ని పెంచవచ్చు. ఒత్తిడిని పెంచవచ్చు. అదేవిధంగా ఎల్ఓసీ వద్ద ఉన్న 14,460 బంకర్లను మళ్లీ పునర్నిర్మించే పనిని పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ బంకర్ల నిర్మాణం ద్వారా సరిహద్దు గ్రామాల పౌరులకు తగిన రక్షణ కల్పించడానికి వీలుపడుతుంది. ప్రభుత్వం ఈ చర్యలను మరింత వేగవంతం చేస్తోంది.

పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో మన సరిహద్దుల్లో వేడి మరింత పెరిగే అవకాశాలే కనిపిస్తున్నాయి. దానికి తోడు జమ్మూ కశ్మీర్‌లో అంతర్గతంగా అలజడి పెంచేందుకు సుంజువా తరహా దాడులు జరిగే అవకాశాలున్నాయి.

మరొక ప్రమాదకరమైన ధోరణి కూడా తలెత్తే సూచనలు కానవస్తున్నాయి. హురియత్ నేతలకు గతంలో ఉన్న పలుకుబడి లేదు. ఈ రోజు కశ్మీర్‌లోయలో వారి మాట వినేవారు లేరు. దీంతో కొత్త ముస్లిం నాయకత్వాన్ని ముందుకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. కశ్మీర్ డిప్యూటీ గ్రాండ్ ముఫ్తీ నసీరుల్ ఇస్లామ్ ఈ మధ్య పచ్చి మతతత్వ కామెంట్లతో వార్తలకెక్కి హురియత్ నేతల స్థానాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఆయనను 2012లో తండ్రి గ్రాండ్ ముఫ్తీ బషీరుద్దీన్ డిప్యూటీ గ్రాండ్ ముఫ్తీగా ప్రకటించారు. ముఫ్తీ అంటే జమ్మూ కశ్మీర్‌లో షరియత్ కోర్టుల (ప్రైవేటు కోర్టు) ప్రధాన న్యాయమూర్తి. డిప్యూటీ గ్రాండ్ ముఫ్తీగా ఉన్న నసీరుల్ ఇస్లాం భారతదేశంలోని ముస్లింలు వేరే దేశాన్ని కోరుకోవాలని పిలుపునిచ్చాడు. నిజానికి ఇది పాకిస్థాన్ నుంచి మద్దతు పొందే ప్రయత్నంలో భాగంగా చేసిన ప్రకటన. ఒక వైపు పాకిస్థాన్‌లో అల్ కాయిదా అనుకూల జాకిర్ మూసా వర్గం అన్సర్ ఎ గజ్వతుల్ హింద్ యువతలో పనిచేస్తోంది. మరోవైపు నసీరుల్ రెచ్చగొట్టే ప్రకటనలను చేస్తున్నారు. వీరిద్దరినీ పాకిస్థాన్ ఆడించే ప్రయత్నం చేస్తోంది. కాబట్టి రాబోయే రోజుల్లో కశ్మీర్‌లోయలో అలజడిని పెంచేందుకు పాక్, దాని తాబేదార్లు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల దాడులు జరిగాయి.

పాకిస్థాన్ నిరాశ వల్లే కశ్మీర్ లోయలో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తోందన్నది సుస్పష్టం. ఈ నేపథ్యాన్ని అర్థంచేసుకోవడం చాలా అవసరం. ■




# నాగాలాండ్‌లో తారాస్థాయికి చేరుకున్న మత రాజకీయాలు

● సుధా కస్తూరి

ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న నాగాలాండ్‌లో మత రాజకీయాలు తారాస్థాయికి చేరుకున్నాయి. క్రైస్తవ జనాధిక్యత ఉన్న ఆ చిన్ని రాష్ట్రంలో అవసరమైతే అభివృద్ధిని పక్కన బెట్టైనా బిజెపిని ఓడించాలని చర్చి వ్యవస్థ నుంచి బహిరంగ లేఖలు వెలువడుతున్నాయి. ఇది నిజంగా ఆందోళనకరమే కాదు, సెక్యులర్ స్ఫూర్తికి భిన్నం. "కేవలం అభివృద్ధి కోసం మీరు క్రైస్తవ విలువలను వదిలేసి బిజెపితో చేతులు కలుపుతారా?" అని ఒక వర్గం చర్చి నాయకత్వం అక్కడ ఓటర్లను రెచ్చగొడుతోంది.

ఫిబ్రవరి నెలాఖరుకు ఎన్నికలు జరగబోతున్న నాగాలాండ్‌లో నాగాలాండ్ బాప్టిస్ట్ చర్చ్ కౌన్సిల్ నాగా ప్రజలకు రాసిన ఒక బహిరంగ లేఖలో "మీకు శిలువ కావాలా? త్రిశూలం కావాలా? ఏసు క్రీస్తు చేతులకు మేకులు గుచ్చేవారికి ఓటు వేస్తారా?" అని ప్రశ్నించడం మత రాజకీయాలకు పరాకాష్ట.

నాగాలాండ్‌లో జరగనున్న ఎన్నికల్లో అక్కడి ఓటర్లు ఎక్కడ బిజెపికి, దాని మిత్ర పక్షాలకు ఓటు వేస్తారేమో, దేశమంతటా జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వాములై పోతారేమోనన్న భయంతో కొన్ని రాజకీయ పార్టీలు చర్చిని రంగంలో దింపుతున్నాయి. నిజానికి ఇది పచ్చి మత రాజకీయం. మతం ఆధారంగా ఓట్లు వేయమనడం, మతపరంగా ఆలోచించి రాజకీయాలు చేయడమనడం రాజ్యాంగ స్ఫూర్తికి, సెక్యులర్ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం.

నాగాలాండ్ జనాభాలో దాదాపు 80 శాతం మంది క్రైస్తవులు. జనాభా లెక్కల్లో ఈ సంఖ్య ఇంకా చాలా ఎక్కువగా కనిపిస్తుంది. విద్యారంగం, పరిపాలనారంగం, రాజకీయాలు. ఇలా అన్ని రంగాల్లో క్రైస్తవ చర్చి ప్రాబల్యం ఉంటుంది. మతం అక్కడ వ్యక్తిగతం కాదు. వ్యవస్థాగతం. నాగాలాండ్‌లో ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా నాగా బాప్టిస్ట్ చర్చ్ కౌన్సిల్ ఫిబ్రవరి 2న సమావేశమైంది. దాదాపు 700 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని, రాజకీయాలపై, ముఖ్యంగా త్వరలో జరగనున్న ఎన్నికలపై చర్చించారు. క్రైస్తవులు శిలువను ఎంచుకోవాలే తప్ప త్రిశూలాన్ని ఎంచుకోకూడదని ఆదేశించారు.

ఇదే ఒక మఠాధిపతో లేక పీఠాధిపతో అంటే దాని పరిణామం ఎలా ఉండేది? మీడియా, కుహనా సెక్యులరిస్టులు దానిపై ఎంత రాద్ధాంతం చేసేవారు? కానీ నాగాలాండ్ లో చర్చి మతరాజకీయాలపై చిన్నపాటి వార్త కూడా లేదు. కొద్దిపాటి సంచలనం కూడా లేదు. ఈ ద్వంద్వ వైఖరి సరైనది కాదు.

రాజకీయాలకు తాము దూరమని ప్రకటిస్తున్నా నిజానికి మొదటి నుంచీ రాజకీయాలను ప్రభావితం చేయాలని మిషనరీ వ్యవస్థ ప్రయత్నిస్తోంది. ఈశాన్య భారతంలో ఎన్నికలు జరుగుతున మేరకు పర్వత రాష్ట్రం మేఘాలయలో సైతం ఇదే తరహా మతపరమైన ఆదేశాలను జారీ చేసింది. క్రైస్తవ విలువలను పరిరక్షించాలని పిలుపుని స్తూ, బిజెపిని ఓడించమని మిషనరీలు ప్రచారం చేస్తున్నాయి. గోవాలో, గుజరాత్‌లోనూ ఇవే ప్రయత్నాలు జరిగాయి. అంతకు ముందు కూడా మిషనరీ వ్యవస్థ రాజకీయాలను ప్రభావితం చేసేందుకు వివిధ రూపాల్లో ప్రయత్నాలు సాగిస్తూనే వచ్చింది. దీని వెనుక కాంగ్రెస్ ఉన్నట్టు కూడా స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ సారి కాంగ్రెస్ పరిస్థితి ఏమిటంటే ఆ పార్టీకి నిలబెట్టేందుకు నాగాలాండ్‌లో అభ్యర్థులే దొరకడం లేదు.

బహుశః ఈ కారణం వల్లే నాగాలాండ్‌లో అసలు ఎన్నికలే జరగకుండా ఉండేలా ప్రయత్నాలు జరిగాయి. అరవై సభ్యులున్న నాగాలాండ్‌లో గత తొమ్మిదేళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ సారి కూడా ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చే అవకాశాలుండటంతో ఎన్నికలను బహిష్కరించాలని చర్చి సమర్థిత సంస్థలు డిమాండ్లను లేవనెత్తుతున్నాయి. కోర్ కమిటీ ఆఫ్ నాగా ట్రైబల్ హోహోస్ అండ్ సివిల్ ఆర్గనైజేషన్స్ అనే మిషనరీ సమర్థిత సంస్థ ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిస్తున్నాయి. నాగాలాండ్ సమస్యలను ముందు పరిష్కరించాకే ఎన్నికలు జరపాలని అవి వాదిస్తున్నాయి.

అసోం, మణిపూర్‌లో పర్ మయన్మార్‌లో ఉన్న నాగా తెగ ప్రజలు నివసించే ప్రాంతాలను నాగాలాండ్‌లో కలిపి గ్రేటర్ నాగాలాండ్ చేస్తే తప్ప ఎన్నికలు జరపకూడదని ఈ సంస్థ వాదిస్తోంది. నాగా హోహోలో పదహారు సంస్థలున్నాయి. ఈ సంస్థలను నియంత్రించడం ద్వారా చర్చి తన ఎజెండాను ముందుకు తెచ్చి అసలు ఎన్నికలే జరగకుండా చేయాలని ప్రయత్నిస్తోంది. ఎన్నికలు జరగ కపోతే కేంద్ర పాలన వస్తుంది. అప్పుడు కేంద్ర వ్యతిరేక ఉద్యమం ప్రారంభించి తద్వారా నాగాల్లో దాదాపుగా అంతమైపోయిన వేర్పాటు వాదాన్ని ముందుకు తేవాలని, ఒకవేళ తప్పనిసరై ఎన్నికలను నిర్వహించినా పాలన, అభివృద్ధి వంటి అంశాలు కాక, వేర్పాటు వాదాన్ని ప్రధాన ఇష్యూగా చేయాలని ప్రయత్నా లు జరుగుతున్నాయి. ఇప్పుడు ఎన్నికలు నిర్వహించడం ఖాయమని తేలడంతో హిందుత్వ బూచిని చూపించడానికి, క్రైస్తవం పేరిట రాజకీయాలను ప్రభావితం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

గతంలో ప్రధానమంత్రి మోదీ అంతర్జాతీయ యోగ దివస్‌ను ప్రతిపాదించినప్పుడు, ప్రపంచమంతటా యోగా దినోత్సవాలను జరుపుకుంటున్నప్పుడు కూడా నాగాలాండ్ బాప్టిస్ట్ చర్చి కౌన్సిల్ యోగాను హిందుత్వాన్ని రుద్దడంగా అభివర్ణించడమే కాక, క్రైస్తవులెవరూ యోగా చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది.

ఇలాంటి పెడధోరణులు నాగా ప్రజలకు మేలు చేయవు. వారిని శాశ్వతంగా వేరు చేసి ఉంచాలన్న ఒక కుట్రపూరిత ప్రయత్నంలో భాగంగానే ఇలాంటి ప్రకటనలు, ఆదేశాలు వెలువడుతున్నాయి. అయితే గత తొమ్మిది సంవత్సరాలుగా ఎన్డీఏకు పట్టం కట్టిన నాగా ఓటర్లు ఈ సారి కూడా అదే పని చేయడం ఖాయం. మతం వ్యక్తిగతమైనది. దానిని రాజకీయాలలోకి చొప్పించాలన్న ప్రయత్నాలను ప్రజాస్వామ్యవాదులందరూ నిరసించాలి. వ్యతిరేకించాలి. ఉద్యమించాలి. ■

ముఖాముఖి

# మద్దతు ధరకై త్వరలో పకడ్బందీ విధానం

• నాగార్జున



**రైతులు పండించే పంటలపై ఉత్పత్తి ఖర్చు కంటే కనీసం ఒకటిన్నర రెట్లు ధర పొందాలని బిజెపి 2014లో తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. ఈ లక్ష్యానికి అనుగుణంగానే ఎన్‌డిఎ ప్రభుత్వం 2018-19 బడ్జెట్‌లో అన్ని ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర విధానాన్ని ప్రకటించింది. ఒక ఆంగ్లపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి రాధామోహన్ సింగ్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.**

**ప్ర: పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ను నిర్ణయించడంలో అనుసరించే విధివిధానాలను బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. ఈ ధరలను ఏ పద్ధతిలో లెక్కిస్తారు?**

**జ:** కనీస మద్దతు ధరకు ఎ2 ఎఫ్ఎల్ సూత్రాన్నే అనుసరిస్తాం. (ఎ2 అంటే పంట పండించడానికి రైతు వాడిన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, ఇతరత్రా వాస్తవ ఖర్చులు, ఎఫ్ఎల్ అంటే కుటుంబ సభ్యులు పడిన శ్రమ). రబీ పంటలకు కనీస మద్దతు ధరల నిర్ణయంలో కూడా ఇదే సూత్రాన్ని అనుసరించాం. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్, కూలీలకు చెల్లించిన వేతనాలు, నీటిపారుదల, ఇతర పనులకు చేసిన ఖర్చుతో బాటు అతని కుటుంబ సభ్యుల శ్రమకు కూడా విలువకట్టి దానినీ పరిగణన లోకి తీసుకుంటాం. జూన్ నాటికి ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పిలు ప్రకటించి, వాటి ప్రకారం పంటల సేకరణను అక్టోబర్‌లో మొదలు పెడతాం.

**ప్ర: చాలా రబీ పంటల మద్దతు ధరలను (ఇప్పటికి ప్రకటించినవి) ఎ2 ఎఫ్ఎల్‌కు కనీసం 50 శాతం లాభం కలిపి ప్రకటించారు కదా, దీనిలో కొత్తదనం ఏముంది?**

**జ:** మొత్తం 23 రకాల రబీ, ఖరీఫ్ పంటల (కనీసం మద్దతు ధరలు ప్రకటించినవి) ఎంఎస్‌పిలు ఎ2ం ఎఫ్ఎల్‌పై అదనంగా 50 శాతం లాభం ఉండేలా చూడటం మా లక్ష్యం. ప్రస్తుతం కేవలం కొన్ని పంటలకే (ముఖ్యంగా గోధుమ, బార్లీ, పప్పులు వంటి కొన్ని ప్రధాన పంటలు) 50 శాతం లాభంతో కూడిన మద్దతు ధర లభిస్తోంది. బడ్జెట్‌లో ప్రకటించినది నిజంగా వినూత్నమైన విధానం. ఎందుకంటే ఇది మొత్తం 23 పంటలకూ వర్తిస్తుంది. ఈ నిర్ణయం ద్వారా మ్యానిఫెస్టోలోని కీలకమైన వాగ్దానాన్ని మోదీ ప్రభుత్వం నేరవేర్చి నట్టయ్యింది.

**ప్ర: చాలా రాష్ట్రాల్లో పంటల సేకరణకు పకడ్బందీ వ్యవస్థ లేదు. అన్ని రాష్ట్రాల్లో కనీస మద్దతు ధరలు చెల్లించి పంటల సేకరణ జరిగేటట్లు ఎలా చూస్తారు?**

**జ:** రాష్ట్రాలతో సంప్రదించి నీతిఆయోగ్ ఒక పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది. ఎంఎస్‌పిపై పంటల సేకరణకు రాష్ట్రాలకు అవసరమైన సహాయమంతా కేంద్రం చేస్తుంది. ఇది కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి బాధ్యత. ఏ పంటకైనా మార్కెట్ ధర కేంద్రం నిర్ణయించిన మద్దతు ధర కంటే తక్కువకు పడిపోతే రైతుకు ఆ లోటును కేంద్రమే భర్తీ చేస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ విధానం ఉంది. ఉదాహరణకు మధ్యప్రదేశ్‌లో మార్కెట్ లో ఎంఎస్‌పి కంటే తక్కువ ధర ఉంటే ఆ తేడాను రైతుకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోంది. ఇలా కొన్ని రాష్ట్రాలు అనుసరిస్తున్న పద్దతు లన్నిటినీ నీతిఆయోగ్ అధ్యయనం చేసి రైతులు తమ పంటలకు తగినంత ధర పొందేటట్లు ఒక సరైన యంత్రాంగాన్ని సూచిస్తుంది.

రైతులు తమ పంటలకు బహిరంగ మార్కెట్‌లో ఎంఎస్‌పి కంటే ఎక్కువ ధరను పొందేందుకు వీలు కల్పించే ఒక శాశ్వత యంత్రాంగాన్ని రూపొందించడమే ప్రభుత్వం అంతిమ లక్ష్యం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఒక వ్యవస్థాగత యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేస్తుంది. దీనివల్ల పోటీ వాతావారణం ఏర్పడి రైతులకు మెరుగైన ధరలు లభిస్తాయి.

**ప్ర: కనీస మద్దతు ధర పెంచడం వల్ల ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా రైతుల ఆదాయం 2022 నాటికి రెట్టింపు అవుతుందా?**

**జ:** రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశలో ఇది కీలకమైన ముందడుగు. ఎంఎస్‌పి అనేది కనీస ధర అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఇది రైతులకు ధరపై ఒక భరోసా కల్పించి వారు ఉత్పత్తి పెంచడంపై దృష్టి కేంద్రీకరించేలా చేస్తుంది. రైతుల ఆదాయాలను పెంచడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. బడ్జెట్‌లో 'ఆపరేషన్ గ్రీన్' (టమాట, ఉల్లి, బంగాళాదుంప ఉత్పత్తిదారులను వినియోగదారులతో అనుసంధానించడం), రూ. 2,000 కోట్లతో 22 వేల గ్రామీణ సంతలకు మౌలిక సదుపాయాల కల్పనకై కొత్త వ్యవసాయ మార్కెట్ నిధి, చేపల పెంపకం, పశుపోషణకు రూ. 10 వేల కోట్ల నిధులు వంటి అనేక చర్యలు ప్రకటించాం. ఇప్పటికే అమలు జరుగుతున్న పథకాలతో కలిసి ఈ చర్యలు తప్పకుండా రైతుల ఆదాయాలను 2022 నాటికి రెట్టింపు చేస్తాయి.

**ప్ర: 'ఆపరేషన్ గ్రీన్' నమూనా ఎలా ఉంటుంది? అది ఎలా పనిచేస్తుంది?**

**జ:** అనేక రాష్ట్రాల్లో పాలు, పాల ఉత్పత్తుల మార్కెటింగ్ విషయంలో ఘన విజయం సాధించిన ఆపరేషన్ ఫ్లడ్ తరహాలో ఇది ఉంటుంది. గుజరాత్‌లో అమూల్, బీహార్‌లో సుధా వంటి విజయగాథలు మనకు ఉన్నాయి. ఆపరేషన్ గ్రీన్ ప్రధానంగా మూడు కూరగాయలకు- టమాట, ఉల్లి, బంగాల దుంపకు పనిచేస్తుంది. వీటిని దేశమంతటా ఏడాది పొడవునా వినియోగిస్తారు.

వ్యవసాయ రవాణా సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ఈ మూడు కూరగాయల ఉత్పత్తి కేంద్రాలను వినియోగ కేంద్రాలతో అనుసంధానం చేస్తాం. అంతేగాక రైతు ఉత్పత్తిదారుల సంస్థలను (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లు) ప్రోత్సహిస్తాం. దానివల్ల రైతులు మెరుగైన ధరకు తమ ఉత్పత్తులను తామే నేరుగా మార్కెట్ చేసుకునే అవకాశాలు పెరుగుతాయి. ఈ కార్యక్రమం కోసం బడ్జెట్‌లో రూ. 500 కోట్లు కేటాయించి, రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు పన్ను రాయితీలు కూడా ప్రకటించారు. ■

# స్వదేశీ విమానయానంలో ముందంజ

2017లో స్వదేశీ విమానయానంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా భారత్ అవతరించింది. వరసగా మూడేళ్లుగా భారత్ ఈ ఘనత సాధిస్తోంది. ఆర్థికాభివృద్ధి, నెట్‌వర్క్ విస్తరణ వల్ల ఇది సాధ్యమైందని ప్రపంచ ఎయిర్‌లైన్స్ సంస్థ ఐ.ఎ.టి.ఎ. తెలియజేసింది. స్వదేశీ విమాన ప్రయాణికులు 2017లో 7.6 శాతం పెరిగారు. దశాబ్ద కాల వృద్ధి 5.5 శాతం కన్నా ఇది ఎక్కువ. మూడేళ్లలో భారత్ 17.5 శాతం వృద్ధి నమోదు చేస్తే చైనా 13.3 శాతం వృద్ధి సాధించిందని ఐ.ఎ.టి.ఎ. నివేది స్పష్టం చేసింది. వివిధ దేశాలలో ఆర్థిక విస్తరణ వల్ల ఇది సాధ్యమైందని ఈ సంస్థ అభిప్రాయం వ్యక్తం చేసింది. విమానయానం పెరగడం వల్ల ప్రయాణికుల సమయం ఆదా అయ్యేందుకు దోహదపడింది. ఇంకా పెరిగిన పోటీ వల్ల విమాన చార్జీలు తగ్గడానికి వీలు కలిగింది. విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి. ఈ సంస్థలు 900 విమానాలను కొనాలని సంకల్పించాయి. 2004 నుంచి విమాన ప్రయాణ చార్జీలు తగ్గడం వల్ల ప్రయాణికుల సంఖ్య పెరిగింది. ■

## గమనిక

పాఠకుల సౌలభ్యం కోసం జనసందేశ్ పక్ష పత్రిక ఈ-మ్యాగజైన్ రూపంలోనూ అందుబాటులోకి వచ్చింది. **http://www.bjptelangana.org/** వెబ్‌సైట్‌లో లాగిన్ అయి జనసందేశ్(ఈ-బుక్) ట్యాబ్‌ను ప్రెస్ చేస్తే గత 10 సంచికలకు సంబంధించిన తేదీలు కనిపిస్తాయి. కావాల్సిన సంచికను ఎంచుకొని క్లిక్ చేస్తే ఈ-మ్యాగజైన్ తెరుచుకుంటుంది. అవసరమైతే పాఠకులు ఈ ఈ-మ్యాగజైన్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తర్వాత కూడా చదువుకోవచ్చు.

-ఎడిటర్



రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఎస్సారెస్పీ నీరు అందక పంటలు ఎండిపోవడంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని శ్రీరాంపూర్ తహసీల్దార్‌కు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాసర్ల తిరుపతిరెడ్డి, ఎనగందుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాల్దీవ్స్ సంక్షోభం - భారత్ దృక్పథం

• కర్రావు

హిందూ మహాసముద్రంలో భారత్‌కి అత్యంత చేరువలో ఉన్న చిరు ద్వీపసమూహ దేశం మాల్దీవ్స్‌లో తీవ్ర రాజకీయ సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. నిజానికి మాల్దీవ్స్ పరిణామాల ప్రభావం భారత్‌పై కచ్చితంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో భారత్ ఆ దేశంలో జరుగుతున్న పరిణామా లను నిశితంగా పరిశీలిస్తోంది.

అయితే కొందరు మాల్దీవ్స్‌లో జరుగుతున్న పరిణామాలను, భూటాన్-భారత్ సరిహద్దులోని డోక్లామ్‌లో చైనా చర్యలతో పోలుస్తున్నారు. డోక్లామ్‌లో వ్యవహరించినట్టుగానే మాల్దీవ్స్‌లోనూ వ్యవహరించాలని వాదిస్తున్నారు. నిజానికి ఈ రెండు సమస్యల స్వరూపం వేరు. స్వభావం వేరు. ప్రభావం వేరు. పరిణామం వేరు. అదేవిధంగా, దౌత్య రాజకీయాల్లో పిడుక్కి, బియ్యానికి ఒకే మంత్రం పనికిరాదు.

గమనించాల్సిన విషయం ఏమిటంటే డోక్లామ్‌లో చైనా చర్య భారత్ భూరాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. నేరుగా మన భద్రత ప్రభావితం అవుతుంది. పైగా భూటాన్ రక్షణ బాధ్యత భారత్‌దే. కాబట్టి భూటాన్ భూభాగంలో చైనా రహదారి నిర్మించడానికి ప్రయత్నించినప్పుడు భారత్ అడ్డుకుంది. చైనా విస్తరణవాదాన్ని నిలువరించింది. కాబట్టి అక్కడ తక్షణం భారత్ స్పందించవలసి వచ్చింది.

అయితే మాల్దీవ్స్‌లో పరిస్థితి వేరు. అక్కడ అంతర్గత రాజకీయ సంక్షోభం తలెత్తింది. అధ్యక్షుడు అబ్దుల్లా యామీన్ తన రాజకీయ ప్రత్యర్థులందరినీ కటకటాల వెనక్కి తోస్తున్నారు. నియంతృత్వం వైపు పయనిస్తున్నారు. రాజ్యాంగ సంక్షోభం తలెత్తుతోంది. ఇప్పుడిప్పుడే ప్రజాస్వామ్యం వైపు బుడిబుడి నడకలు వేసే చిన్న చిన్న దేశాలలో తలెత్తే సమస్యలన్నీ అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో ఆ దేశానికి చెందిన కొందరు భారతదేశం జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. కానీ ఒక దేశం అంతర్గత రాజకీయాల్లో ప్రత్యక్షంగా ఏ మేరకు జోక్యం చేసుకోగలమన్నది ముఖ్యమైన ప్రశ్న! పొరుగుదేశాలతో సత్సంబంధాలను కోరుకునే భారత్ ఈ తరహా చర్యలు చేపట్టే విషయంలో తన సహజ స్వభావానికి, అంతర్జాతీయ న్యాయసూత్రాలకు అనుగుణమైన చర్యనే తీసుకుంటుంది తప్ప దుందుడుకుగా వ్యవహరించబోదు. నిజానికి అక్కడి దేశాధ్యక్షుడు నియంతృత్వాన్ని వీడి, ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించేలా నచ్చచెప్పే పనిని భారత్ చేయవలసి ఉంటుంది. ప్రస్తుతం భారత్ అదే చేస్తుంది. గతంలో మాల్దీవ్స్‌లో కిరాయి సైనికుడు వచ్చి ప్రభుత్వాన్ని హస్తగతం

**ఇప్పుడిప్పుడే ప్రజాస్వామ్యం వైపు బుడిబుడి నడకలు వేసే చిన్న చిన్న దేశాలలో తలెత్తే సమస్యలన్నీ అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో ఆ దేశానికి చెందిన కొందరు భారతదేశం జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. కానీ ఒక దేశం అంతర్గత రాజకీయాల్లో ప్రత్యక్షంగా ఏ మేరకు జోక్యం చేసుకోగలమన్నది ముఖ్యమైన ప్రశ్న! పొరుగుదేశాలతో సత్సంబంధాలను కోరుకునే భారత్ ఈ తరహా చర్యలు చేపట్టే విషయంలో తన సహజ స్వభావానికి, అంతర్జాతీయ న్యాయసూత్రాలకు అనుగుణమైన చర్యనే తీసుకుంటుంది తప్ప దుందుడుకుగా వ్యవహరించబోదు.**

చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు భారత్ సైనికపరంగా జోక్యం చేసుకుంది. నేడు ఆ పరిస్థితులు లేవు.


రెండవ అంశం.. మాల్దీవ్స్‌లో ప్రస్తుతం హింసాత్మక పరిస్థితులు లేవు. కాబట్టి భారత ప్రయోజనాలను పరిరక్షించుకునే విషయంలో పరిస్థితులను నిశితంగా పరిశీలించడం అవసరం. ముఖ్యంగా హిందూ మహాసముద్రంలో మనకు అతి చేరువలో ఉన్న దేశం కాబట్టి మాల్దీవ్స్‌కు మన దృష్టిలో ప్రాధాన్యం ఉంది. అంతే కాదు ఇటీవలి కాలంలో అక్కడ చైనా తన స్థావరాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. ఈ విధంగా భారత్‌ను దిగ్బంధనం చేసేందుకు కూడా అది ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడ కొన్ని వర్గాలకు చైనా మద్దతును ఇస్తుందన్న అనుమానాలూ ఉన్నాయి. కాబట్టి పరిస్థితులను గమనించడం చాలా అవసరం. చైనా పెట్టుబడులను, చిన్న దేశాల ఆర్థిక వ్యవస్థలను మింగేసే శైలి గురించి మాల్దీవ్స్ దేశాధ్యక్షుడు యామీన్‌కు తెలుసు. చైనాకు చేరువైతే భారత్ ప్రతిస్పందన ఎలా ఉంటుందో కూడా ఆయనకు తెలియనిది కాదు. కాబట్టి భారత, చైనాల మధ్య సమతౌల్యం పాటించడానికే ఆయన ప్రయత్నిస్తారు. ఈ నేపథ్యంలోనూ భారత్ సంయమనంతో, జాగరూకతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది

యామీన్ ఇప్పటికే చైనాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పదం చేసుకున్నారు. ఆ తరువాత చైనాతో మారిటైమ్ బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్‌లో భాగస్వామి అయ్యారు. చైనా యుద్ధ నౌకలను తన రేవుల్లోకి ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో అక్కడ స్పష్టమైన చైనా అనుకూల ధోరణిని ఆయన కనబరుస్తున్నారు. కానీ ఆయనను తొలగించడానికి సైన్యాన్ని పంపాల్సిన పరిస్థితులు అక్కడ లేవు. మాల్దీవ్స్‌ను యామీన్ చైనాకు తాకట్టు పెట్టినట్టు అక్కడి ప్రజలు భావించాలి. వారు ఎన్నికల మార్గం ద్వారా ఆయనను తొలగించాలి తప్ప భారత్ దీనిని సైన్యపరంగా సాధించాలని ప్రయత్నించడం తప్పే అవుతుంది. అందుకే నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోలేదు.

నిజానికి ఇది మోదీ ప్రభుత్వం తీసుకున్న సమయోచిత నిర్ణయం. ఎదుగుతున్న విశ్వశక్తికి ఎక్కడ తగ్గాలో, ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ ఆగాలో తెలియాలి. ఇది పరిపక్వత, విజ్ఞత ఉన్న నాయకత్వం ద్వారా మాత్రమే సాధ్యమౌతుంది. అదృష్టవశాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్‌లలో ఈ విజ్ఞత, నేతృత్వ పరిపక్వత పుష్కలంగా ఉంది. ■

ఎక్కువగా పనిచేయడం, తక్కువగా తినడం, మితంగా మాట్లాడ్డం మంచివారి లక్షణాలు. – జగన్నాథ పండితుడు

విశ్లేషణ



# ప్రజల కోసం ప్రజల బడ్జెట్



నరహరి వేణుగోపాల్ రెడ్డి
బిజెపి తెలంగాణ విపత్తుల కమిటీ ఛైర్మన్

"ప్రకృతి వనరులను సంరక్షించుకుంటూనే ఉపాధి అవకాశాలను సృష్టించుకొని.. సత్యం, అహింసా మార్గాల పునాదిపైనే ప్రజలు సౌఖ్యంగా జీవించే అవకాశాలు కల్పించాలి," అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మాట్లాడుతూ అభివృద్ధికి సరికొత్త నిర్వచనమిచ్చారు. దానికి అనుగుణంగానే ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రూపొందించారు.

### ఆదాయంలో వృద్ధి

2013-14 యూపీఏ ప్రభుత్వ చివరి బడ్జెట్ సుమారు రూ.16 లక్షల కోట్లుగా ఉంది. గత 4 సంవత్సరాలలో నరేంద్రమోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి పథంపై పరుగులు పెట్టడంతో 2018-19 బడ్జెట్ రూ.25 లక్షల కోట్లకు చేరుకుంది. 65 సంవత్సరాల స్వతంత్ర భారతంలో దేశ బడ్జెట్ రూ.16 లక్షల కోట్లకు చేరితే కేవలం ఈ 5 సంవత్సరాలలోనే రూ.9 లక్షల కోట్లు అదనంగా పెరిగింది. యూపీఏ ప్రభుత్వ 2013-14 చివరి బడ్జెట్‌లో పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం సుమారు రూ.10 లక్షల కోట్లు ఉంటే నాలుగేళ్ల నరేంద్రమోదీ ప్రభుత్వంలో రూ.18 లక్షల కోట్లకు చేరుకుంది. పన్నాదాయం 80 శాతం పెరగడం ప్రధాని మోదీ కార్యశీలతకు అద్దం పడుతోంది. ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టడం, అవినీతికి అడ్డుకట్ట వేయడం, పారదర్శకత పాలన, సంస్కరణలను ఆచరణాత్మకంగా అమలు చేసి ఫలితాలు రాబట్టడం ఇందుకు కారణాలు.

గత 4 సంవత్సరాలుగా బడ్జెట్ నిధులను నూటికి నూరు శాతం ఖర్చు చేయడం చూస్తే మోదీ ప్రభుత్వాన్ని ప్రణాళికా బద్ధమైన సమయపాలనతో కూడుకున్న పరిపాలన అని కొనియాడక తప్పదు. కొన్ని రాష్ట్రాలు బడ్జెట్‌లో 60-70 శాతం నిధులు కూడా ఖర్చు చేయడం లేదు. కానీ 2017-18 కేంద్ర బడ్జెట్ డిసెంబర్ 31, 2017 నాటికే 80 శాతం నిధులను ఖర్చు చేసింది.

నోట్ల రద్దు, జీఎస్టీ, నల్లధన నిర్మూలనకు సిట్ ఏర్పాటు, స్విస్ బ్యాంకుతో ఒప్పందం, కార్మిక సంస్కరణలు, బినామీ ఆస్తుల చట్టం, రేరా, దివాళా స్మృతి, నగదు బదిలీ, ఆధార్, సబ్సిడీ దుర్వినియోగాన్ని అరికట్టటం వాటి ద్వారా లాభాల సృష్టి జరిగింది. పొదుపును పాటించడం, లెక్కకు రాని డబ్బు లెక్కలోకి తేవడం, చట్టబద్ధ వ్యాపారాన్ని ప్రోత్సహించడం, 3 లక్షల దొంగ కంపెనీలను గుర్తించి రద్దు చేయడం, 14 వందల పనికిరాని చట్టాలను తొలగించడం, పంచవర్ష ప్రణాళికను రద్దు చేసి నీతిఅయోగ్ తెచ్చి ముఖ్యమంత్రులందరినీ దీనిలో భాగస్వాములను చేసి పార్టీలకు అతీతంగా 'టీమ్ ఇండియా' అనే జాతీయ స్ఫూర్తిని నింపడం వలన 25 శాతం ఆదాయపన్ను పెరిగి 18 లక్షల మంది పన్నుల పరిధిలోకి రావడం వలన ఈ ఆదాయం సమకూరింది.

**యూపీఏ ప్రభుత్వ 2013-14 చివరి బడ్జెట్‌లో పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం సుమారు రూ.10 లక్షల కోట్లు ఉంటే నాలుగేళ్ల నరేంద్రమోదీ ప్రభుత్వంలో రూ.18 లక్షల కోట్లకు చేరుకుంది. పన్నాదాయం 80 శాతం పెరగడం ప్రధాని మోదీ కార్యశీలతకు అద్దం పడుతోంది. ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టడం, అవినీతికి అడ్డుకట్ట వేయడం, పారదర్శకత పాలన, సంస్కరణలను ఆచరణాత్మకంగా అమలు చేసి ఫలితాలు రాబట్టడం ఇందుకు కారణాలు.**

ఈ నాలుగు సంవత్సరాలలో నరేంద్రమోదీ ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా, నవరాత్రి ఉపవాసంలో కూడా శ్రమించడం వలన దేశం వృద్ధి బాటలో ముందుకు సాగుతోంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ నిర్మించడం, పన్ను బేస్ పెంచడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిపాలనలో ఉపయోగించడం, రహదారులు, రైల్వేలు తదితర మౌలిక వసతులు ఆధునీకరించడం, అంతర్జాతీయ కార్యకలాపాలకు నియమ నిబంధనలు సడలించడం, 24 గంటల విద్యుత్ అందుబాటులోకి తేవడం, సరళతర వ్యాపార వాణిజ్య విధానాలు ప్రవేశపెట్టడంవల్ల ఈ అభివృద్ధి సాధ్యమైంది.

యూపీఏ హయాంలో విదేశీ మారకం సుమారు రూ.12 లక్షల కోట్లు అయితే నేడు అది రూ.27 లక్షల కోట్లకు చేరుకుంది. ద్రవ్యోల్బణం యూపీఏ హయాంలో 4.5 శాతం ఉంటే నేడు 3.25 శాతానికి తగ్గింది. స్టాక్‌మార్కెట్‌లో విశ్వాసం పెరిగింది. సులభ వ్యాపార విధానాన్ని దేశ విదేశాలలో ప్రచారం చేయడం వలన 30 స్థానాలు మెరుగుపరచుకొని, పెట్టుబడులు సృష్టించుకొని దేశం అభివృద్ధి దిశలో ముందుకు పోతున్నది. ఒకవైపు ధరల స్థిరీకరణతో పాటు పొదుపు పెరిగి ఆదాయం వస్తోంది.

ఇదంతా చూసి 'గబ్బర్ సింగ్ టాక్స్', 'వ్యవస్థీకృత ఆర్థిక దోపిడి' అన్న కాంగ్రెస్ నాయకులకు పాలుపోవడం లేదు. యూపీఏ ప్రభుత్వం అధికారం కోల్పోయినప్పుడు 8 శాతం వృద్ధిరేటు ఇచ్చామంటున్నారు. కానీ 10 శాతం ద్రవ్యోల్బణం కూడా ఇచ్చారు. దాని ద్వారా -2 శాతం అభివృద్ధి ఎన్డీఏకి వారసత్వంగా వచ్చిందని గుర్తించాలి. ఎన్డీఏ ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని 3 శాతం లోపే కట్టడి చేయడంలో సఫలమైంది. రాష్ట్రాల ఎగుమతులు పెరిగాయి. ఆర్థిక క్రమశిక్షణ వచ్చింది.

### పెరిగిన ఆర్థిక క్రమశిక్షణ

నోట్ల రద్దు తర్వాత అందరి డబ్బు బ్యాంకులోకి వచ్చింది. దుబారా తగ్గింది. పొదుపు పాటించడం మొదలు పెట్టారు.

పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. - గాంధీ

అనవసర వస్తు వినిమయం తగ్గింది. స్థిరాస్తుల విలువలు నేలకు దిగాయి. దీంతో జీడీపీ తగ్గడం సహజం. అంతమాత్రాన ఎవరూ పేదవారు కాలేదు. పేదరికం పెరగలేదు. ఎవరి డబ్బులూ పోలేదు. సమాజంలో భద్రతా భావం పెరిగింది. అవినీతి తగ్గుముఖం పట్టి అభివృద్ధి పెరుగుతోంది. అంతే తప్ప కొనుగోలు శక్తి మాత్రం తగ్గలేదని గ్రహించాలి. వాస్తవానికి ప్రజలలో ఆర్థిక క్రమశిక్షణ పెరిగింది. దీనినే పొదుపు అంటారు. పొదుపు పెరిగినా, వస్తు వినిమయం మందగించినా జీడీపీ వృద్ధి కనిపించదు. అంతమాత్రాన పేదరికం పెరగదు.

2018-19 బడ్జెట్‌లో ప్రధానంగా వ్యవసాయానికి, దాని అనుబంధ రంగాలకు, గ్రామీణ వృత్తులకు, గ్రామీణాభివృద్ధికి, విద్య వైద్య రంగాలకు, మౌలిక సదుపాయాల వృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు. సులభ పెట్టుబడులకు, ఉపాధి అవకాశాలు సృష్టించుకోడానికి, సౌకర్యవంతమైన జీవనానికి ఈ బడ్జెట్ అనుకూలంగా ఉంది. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, దీర్ఘకాలిక మౌలికరంగాల వృద్ధికి రూ. 14.34 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించడం స్వదేశీ ఆర్థిక విధానానికి పునాదిగా భావించాలి.

2013-14 సంవత్సరంలో రూ. 21,933 కోట్లు వ్యవసాయ బడ్జెట్ యుపీఏ వారసత్వంగా వస్తే దాన్ని 2018-19 బడ్జెట్‌లో రూ. 63,836 కోట్లకు పెంచి మోదీ ప్రభుత్వం వ్యవసాయరంగానికి ఎనలేని ప్రాధాన్యత ఇచ్చింది. వ్యవసాయ వృద్ధి, గ్రామ వికాసం సమన్వయంతో ముందుకెళ్లాలని గ్రామీణ మౌలిక వసతుల వృద్ధికి రూ. 22 వేల కోట్లు కేటాయించారు. గత 4 సంవత్సరాల నుండి గ్రామ పంచాయితీలకు నేరుగా నిధులందిస్తున్నారు. డబ్బులు గ్రామాలకు, పేదలకు చేరడం కాంగ్రెసుకు మింగుడు పడటం లేదు. గ్రామీణ సూక్ష్మ చిన్న మధ్యతరగతి పరిశ్రమలకు ముద్ర యోజన ద్వారా 3 లక్షల కోట్ల రూపాయలు కేటాయించి గ్రామీణ ఉపాధికి పెద్దపీట వేశారు. 2022 నాటికి 10 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు.

### ఆరోగ్య రక్షణ

దేశంలో 50 కోట్ల మంది పేద మధ్య తరగతికి ఆయుష్ పథకం ద్వారా సంపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించే బృహత్తర పథకానికి ఈ బడ్జెట్‌లో నాంది పలికారు. దేశంలోని 10 కోట్ల పేదకుటుంబాలకు 5 లక్షల రూపాయల విలువ కలిగిన ఉచిత బీమా అందించేందుకు రూపకల్పన చేశారు. పేదవాడికీ నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించడం అభినందనీయం. అందుకే ప్రపంచ దేశాల ప్రముఖులు ఈ పథకం ప్రవేశపెట్టిన ప్రధాని మోదీని ప్రశంసిస్తున్నారు.

మన రక్షణ రంగం వాజ్‌పేయి పాలన మినహాయిస్తే దాదాపు 60 సంవత్సరాల నిరాదరణకు గురైంది. కానీ నేడు మోదీ ప్రభుత్వం రూ. 2,95,000 కోట్లు కేటాయించి పరిశోధన, రక్షణ రంగాన్ని పటిష్టం చేస్తున్నారు. మనం బలంగా ఉంటే శత్రువులు కూడా గౌరవిస్తారనే చాణక్యుని అర్థశాస్త్రాన్ని అమలు చేస్తున్నారు.

ఎస్‌సి, ఎస్‌టిల విద్య, ఆర్థిక, సామాజిక వృద్ధికి నిధులు రూ. 10,527 కోట్లు పెంచారు. ఎస్‌సిలకు గతంలో రూ. 52,119 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్‌లో రూ. 56,619 కోట్లకు పెంచారు. ఎస్‌టిలకు గతంలో రూ. 32,508 కోట్లు కేటాయిస్తే ఈ సారి రూ. 39,135 కోట్లకు పెంచి వారి ఉన్నతికి ప్రోత్సాహమిచ్చారు. రూ. 5,90,000 కోట్లు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించి అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రోడ్డు, రైలు, ఎయిర్, సీ పోర్ట్స్ కనెక్టింగ్‌కి ప్రాధాన్య మిస్తున్నారు.

గత ప్రభుత్వాలు సంస్కరణలు చేపట్టినా అమలులో విఫలమయ్యాయి. కానీ నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను ప్రణాళికా బద్ధంగా, సమయ బద్ధంగా ఆచరణలో పెట్టడం వలన మంచి ఫలితాలు వస్తున్నాయి. అంత్యోదయం మొదలైంది. కుల, మత, ప్రాంత, భాషలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతున్నవి. అందరితో కలిసి, అందరి అభివృద్ధి సాధిండమే (సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్) లక్ష్యంగా ముందుకు పోతున్నారు. దేశాన్ని ఏకాత్మ భావన దిశగా నడిపిస్తున్నారు. ప్రపంచంలో ఈ దేశాన్ని 6వ ఆర్థిక వ్యవస్త స్థానం నుండి మొదటి స్థానంలోకి తీసుకువెళ్లేందుకు టీమ్‌ఇండియా ముందుకు వెళుతోంది. ■




నత్తనడకన సాగుతున్న రోడ్డు నిర్మాణ పనులతో విపరీతంగా దుమ్మురేగి ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఫిబ్రవరి 12న బీజేవైఎం నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానికులకు మాస్కులు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, బీజేవైఎం నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అనుభవాలతో పండిన ముఖబింబం పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. – బైరస్

జనవాణి

## జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్:

# ప్రభుత్వ నేరమయ నిర్లక్ష్యానికి నిదర్శనం


డా॥ తూడి ఇంద్రసేనా రెడ్డి
బిజెపి తెలంగాణ ఎన్నారై కమిటీ కన్వీనర్

దేశంలో అత్యంత కలుషితమైన నగరాల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఒకటిగా గుర్తింపు పొందడం టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం. అయినా ఈ అప్రతిష్ఠ పోగొడుతూ నగరంలో పరిశుభ్రమైన గాలి, నీరు లభించేలా చేసేందుకు ఈ ప్రభుత్వం ఎటువంటి ఆసక్తి కనబర్చడం లేదు. హైదరాబాద్ బహిరంగ మలవిసర్జన రహిత నగరం అని, పారిశుధ్యంలో గిన్నిస్‌బుక్ రికార్డు నెలకొల్పామని గొప్పలు చెప్పుకొంటోన్న ప్రభుత్వం నగరంలోనే కాకుండా పరిసర గ్రామాల్లోనూ విషాన్ని వెదజల్లుతున్న ప్రమాదకరమైన జవహర్‌నగర్ డంపింగ్‌యార్డ్ తరలింపు పట్ల నేరమయ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. ఘన వ్యర్థాల నిర్వహణలో కనీస ప్రమాణాలను పాటించడం లేదు.

నగర శివారులో మేడ్చల్ జిల్లాలో కాప్రా సమీపంలో ఉన్న జవహర్‌నగర్ ఒక కుగ్రామం. పుష్కరకాలం క్రితం ఆటోనగర్‌లో ఉన్న డంపింగ్ యార్డ్‌తో గాలి, నీరు కలుషితమవుతుందని స్థానికుల నుండి ప్రతిఘటన ఎదురు కావడంతో డంపింగ్ యార్డ్‌ను జవహర్‌నగర్‌కు మార్చారు. ఇక్కడా వ్యర్థాలను సక్రమంగా నిర్వహించకపోవడంతో నేడు దేశంలోనే అత్యంత కలుషిత ప్రాంతాలలో ఒకటిగా పేరొందింది.

సుమారు 350 ఎకరాల విస్తీర్ణంలో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఈ యార్డును ఏర్పాటు చేసింది. రోజుకు సుమారు ఐదు వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను ఇక్కడకు తరలిస్తున్నారు. దీంతో సుమారు 15 వేల ఎకరాల భూములు కలుషితమై నిర్జీవమయ్యాయి. ఇక భూగర్భ జలాలైతే తాగడానికి కాదు కదా కనీసం రోజువారీ అవసరాలకు, వ్యవసాయానికి సైతం వాడుకునే వీలులేనంత దుర్భరంగా మారాయి.

ఇలాంటి దుర్భరమైన కలుషిత ప్రాంతంలో ప్రతిష్ఠాత్మకమైన బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్, బయోటెక్ పార్క్, మెడిటెక్ వ్యాలీ వంటివి ఏర్పాటు చేయడం పాలకుల దారుణమైన నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం. ఇక రాజీవ్ స్వగృహ వంటి గృహ నిర్మాణ ప్రాజక్టులనూ ఇక్కడే చేపట్టారు. భయంకరమైన దుర్వాసనలోనే అక్కడి విద్యార్థులు, ప్రజలు గడపాల్సి వస్తోంది.

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపెల్లి మోహన్ రెడ్డి నాయకత్వంలో మేడ్చల్ పర్యావరణ పరిరక్షణ సమితి కార్యకర్తలు జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ వెదజల్లుతున్న కాలుష్యానికి సంబంధించిన వివరాలను గత డిసెంబర్‌లో ఢిల్లీలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్రధాన బెంచ్‌కు నిర్దిష్ట ఆధారాలతో సమర్పించగా.. నలుగురు న్యాయమూర్తులతో కూడిన బెంచ్ విస్మయంతో పాటు ఆగ్రహం వ్యక్తం చేసింది. కనీసం తెలంగాణ ప్రభుత్వం అభిప్రాయాలూ కోరకుండానే తక్షణమే దానిని మూసివేయమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. డంపింగ్‌యార్డ్‌ను మరోచోటుకు తరలించి ఏమి చేశారో మూడు నెలల్లో తమకు చెప్పాలని స్పష్టం చేసింది.


**దేశంలో అత్యంత కలుషితమైన నగరాల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఒకటిగా గుర్తింపు పొందడం టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం. అయినా ఈ అప్రతిష్ఠ పోగొడుతూ నగరంలో పరిశుభ్రమైన గాలి, నీరు లభించేలా చేసేందుకు ఈ ప్రభుత్వం ఎటువంటి ఆసక్తి కనబర్చడం లేదు. నగరంలోనే కాకుండా పరిసర గ్రామాల్లోనూ విషాన్ని వెదజల్లుతున్న ప్రమాదకరమైన జవహర్‌నగర్ డంపింగ్‌యార్డ్ తరలింపు పట్ల నేరమయ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. ఘన వ్యర్థాల నిర్వహణలో కనీస ప్రమాణాలను పాటించడం లేదు.**

ట్రిబ్యునల్ ఇచ్చిన మూడు నెలల గడువు ముగుస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం కాలుష్య నివారణ పట్ల ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని వెల్లడిస్తోంది. రాష్ట్ర విభజన ముందే రాష్ట్ర కాలుష్య నివారణ బోర్డు రెండు సార్లు ఈ డంపింగ్ యార్డ్ పరిస్థితుల పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. తగిన నివారణ చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కార్పొరేషన్‌ను ఆదేశించింది.

ఈ డంపింగ్ యార్డ్ నుండి రసాయన కలుషితాలు సమీపంలోని చెరువులు, కుంటలలోకి చేరడంతో పరిసర ప్రాంతాలు దుర్భరంగా తయారవుతున్నాయి. చెరువులలో చేపలు తదితర జలచరాలు బతకలేక పోతున్నాయి. భూగర్భ జలాలూ కలుషితమయ్యాయి. ప్రమాదకర రసాయనాలు చెరువుల గుండా మూసీలో కలవడంతో పరిసర జిల్లాలూ కలుషితమవుతున్నాయి.

2012లో ఇక్కడ బహిరంగ విచారణ చేపట్టగా... కాలుష్యాన్ని నిరోధించడానికి సమగ్ర మునిసిపల్ ఘన వ్యర్థాల యాజమాన్య ప్రాజెక్ట్ చేపట్టనున్నట్టు జీహెచ్ఎమ్సీ ప్రకటించింది. అందులో భాగంగా యార్డ్ స్థలంలో 'గ్రీన్ హిల్స్', గోల్ఫ్ క్లబ్, గుర్రపు స్వారీ మైదానం ఏర్పాటు చేస్తామని చెప్పింది. కానీ ఆ దిశగా ఎలాంటి ప్రయత్నాలు మొదలుకాలేదు.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశంతో ఈ డంపింగ్‌యార్డ్‌ను తరలించేందుకు అధికారులు మూడు స్థలాలను– షాద్‌నగర్‌లోని పాపిరెడ్డిగూడ, మంచాలలోని ఖానాపూర్, పటాన్‌చెరు సమీపంలోని రామేశ్వరంబండ పరిశీలించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత అడుగు ముందుకు పడలేదు. పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగించే కాలుష్య కారక ఔషధ పరిశ్రమల కోసం 20 వేల ఎకరాల్లో ఫార్మా సిటీ నిర్మించేందుకు సిద్ధపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను కాలుష్య కోరల




# కేటీఆర్.. చదువుకున్న నిరక్షరాస్యుడు!



ఏ.రాకేష్ రెడ్డి
బిజెపి తెలంగాణ అధికార ప్రతినిధి

తెలంగాణ మంత్రి కేటీఆర్ చదువుకున్న నిరక్షరాస్యుడు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు బాహుబలి కలెక్షన్లంతా నిధులు కూడా ఇవ్వలేదని విమర్శించి ఆయన అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారు. ఏడాదికి భారతీయ చిత్ర పరిశ్రమ నుంచి విడుదలయ్యే 2000 సినిమాలు రూ.15,500 కోట్ల కలెక్షన్లు వసూలు చేస్తే.. కేంద్రం తెలంగాణకు అంతకు రెట్టింపు నిధులు మంజూరు చేసింది. కేంద్ర పన్నుల నుండి గత సంవత్సరం కంటే 16 శాతం అదనం, అంటే మొత్తం రూ.19,600 కోట్లు, రూ.15,000 కోట్ల గ్రాంటు, కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా మరో రూ.10,000 కోట్లు మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఇస్తోంది.

బిజెపికి దక్షిణాదిలో ఉనికి లేదంటోన్న కేటీఆర్ గతంలో కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి 19 శాతం ఓట్లు సాధించింది. రెండు సార్లు బిజెపి మద్దతుతోనే చంద్రబాబు ఎన్నికలు గెలిచారు. ప్రస్తుతం దేశంలో 19 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉంది. కేంద్రంలో 30 ఏళ్ల తర్వాత ఒక పార్టీకి పూర్తి మెజారిటీ ఇచ్చి నరేంద్రమోదీని ప్రధాని చేశారు. ఇది కేటీఆర్‌కు కనబడక పోవడం దురదృష్టకరం.

హైదరాబాద్‌లోని 15 అసెంబ్లీ స్థానాల్లో 1, ఖమ్మంలో 10 ఉంటే 1, రంగారెడ్డిలో 14 ఉంటే 4 సీట్లు గెలిచిన టీఆర్ఎస్ ఉత్తర తెలంగాణ పార్టీనా..? లేక ఉప ప్రాంతీయ పార్టీనా..? టీఆర్ఎస్ తెలంగాణ పార్టీ ఎట్లా అవుతుంది? 2014లో తెలంగాణలో 35 శాతం ఓట్లు, 52 శాతం సీట్లు వచ్చిన టీఆర్ఎస్ తెలంగాణ పార్టీ అయినప్పుడు దేశవ్యాప్తంగా 32 శాతం ఓట్లు, 53 శాతం సీట్లు వచ్చిన బిజెపి కచ్చితంగా జాతీయ పార్టీ అవుతుంది.

ప్రజల కోసం నిస్వార్థంగా కష్టపడుతున్న వ్యక్తి నరేంద్ర మోదీ. అందుకే మోదీని బాహుబలి అని అంటున్నారు. కానీ రాష్ట్రంలో మాత్రం మన రాజు కుటుంబం కోసం కష్టపడుతున్నారు. కుటుంబం కోసం ప్రజలను బలి చేస్తున్నాడు. అందుకే కేసీఆర్‌ను ప్రజాబలి అంటున్నారు. బాహుబలి సినిమాలో నటించినంత మందికి కూడా ఈ కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేకపోయింది. పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది రాష్ట్రం పరిస్థితి.

పేదల కడుపు నింపే బడ్జెట్ మోదీ ఇస్తే, మా జేబులు నిండటంలేదు అనే ఆవేదనతో కేటీఆర్ మాట్లాడుతున్నట్లుగా కనిపిస్తోంది. కేంద్రం ఇచ్చే డబ్బులతో ఆంధ్ర కాంట్రాక్టర్లను, తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్‌లను అంతర్జాతీయ నగరాలుగా తీర్చిదిద్దుతామని చెప్పిన కేటీఆర్ నెలకోసారి విదేశాలు చుట్టొస్తే అంతర్జాతీయ నగరాలు నిర్మాణం అవుతాయా? హైద్రాబాద్‌లో రోడ్డుపై గుంత కనబడితే లక్ష రూపాయలు ఇస్తామన్న మాట నిలబెట్టుకుంటే దానికి రాష్ట్ర బడ్జెట్ కూడా సరిపోదు.

మునిసిపల్ మంత్రిగా కేటీఆర్ మునిసిపాలిటీలకు, కార్పొరేషన్లకు ఇచ్చిన నిధులు ఎన్ని? గత రెండు బడ్జెట్లలో వరంగల్ కు రూ.300 కోట్లు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయీ ఇవ్వలేదు. కేంద్రం సహకారంతో నడుస్తున్న 23 పథకాల్లో కనీసం నిధుల యుటిలైజేషన్ సర్టిఫికేట్లు కూడా ఇవ్వలేదు. ఇలాంటి టీఆర్ఎస్ మంత్రులు కేంద్ర ప్రభుత్వాన్ని, బిజెపిని విమర్శించడం హాస్యాస్పదంగా ఉంది. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా కేటీఆర్ గ్రామాలను ఏం ఉద్ధరించారు..? గ్రామాలకు ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తే ఆ శాఖ నుండి పారిపోయిన కేటీఆర్ కేంద్రాన్ని విమర్శిస్తారా..? టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో 60 శాతం నిధులను కూడా ఖర్చు చేయడం లేదు. బడ్జెట్‌లో 105 శాతం నిధులు మోదీ ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. అలాంటిది టీఆర్ఎస్ మంత్రులకు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేదని గుర్తిస్తే మంచిది. ■

---

నుండి కాపాడేందుకు డంపింగ్ యార్డ్ కోసం జనావాసాలకు దూరంగా భూమి సేకరించే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరం.

రాష్ట్ర కాలుష్య నివారణ బోర్డు, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్లక్ష్యం కారణంగా జవహర్‌నగర్‌కు దాదాపు 15 కిలోమీటర్ల మేర చుట్టుపక్క ప్రాంతాలు పర్యావరణపరంగా పెను ముప్పును ఎదుర్కొంటున్నాయి.

డంపింగ్‌యార్డ్‌కు ఐదు కిలోమీటర్ల లోపు ఉన్న దమ్మాయిగూడ, నాచన్, మల్కారం, చేర్యాల తదితర గ్రామాల చెరువులలో నీరు నల్లగా మారి రసాయనాలతో ప్రమాదకరంగా మారింది. కాలుష్యాన్ని వెదజల్లే ఈ డంపింగ్‌యార్డ్ చుట్టూ పేదలు నివసించే అనేక కాలనీలు ఉన్నాయి. వారంతా తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.


ఏడేళ్లుగా డంపింగ్ యార్డ్‌ను తరలించమని పరిసర ప్రాంత ప్రజలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. చివరకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించినా ప్రభుత్వంలో చలనం కలగలేదు. ఈ డంపింగ్ యార్డ్ నిర్వహణకై రాంకీ అనే ప్రైవేట్ కంపెనీకి ప్రభుత్వం కాంట్రాక్టుకు ఇచ్చింది. అయితే ఆ కంపెనీ కల్లబొల్లి మాటలతో కాలం గడపడం తప్ప ఈ ప్రాంత ప్రజలను కాలుష్యబారి నుండి తప్పించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

ప్రభుత్వ పెద్దలు వారితో లాలూచి పడడంతో వారిని ప్రశ్నించే నాథుడే కనిపించడం లేదు. ఇలాంటి దుర్భరమైన పరిస్థితి ఉన్న డంపింగ్ యార్డ్‌కు కూతవేటు దూరంలో గత ప్రభుత్వం రాజీవ్ స్వగృహ ఇండ్లు నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మిస్తుండడం సిగ్గుచేటు. ■



ఒక రాజ్యంలో నివసించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడం సాధ్యం కాదు. – బార్కం

# కేసీఆర్‌ను వెంటాడుతున్న పునర్విభజన షాక్!




• కృష్ణ చైతన్య

తెలంగాణలో ప్రతిపక్షమే లేకుండా చేయాలనుకొంటూ విచ్చలవిడిగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు నియోజకవర్గాల పునర్విభజన అంశం ఆందోళనకరంగా మారింది. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలో నియోజకవర్గాల సంఖ్య 119 నుండి 153కు పెరిగితే పార్టీలో చేరిన ఫిరాయింపుదారులతో పాటు మొదటి నుండీ పార్టీలో ఉన్న వారు కూడా పోటీ చేసేవిధంగా సర్దుబాటు చేయొచ్చని భావిస్తూ వచ్చారు. అందుకే నియోజకవర్గాల పునర్విభజనను సత్వరమే చేపట్టమని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తూ వస్తున్నారు. ప్రధాని నరేంద్రమోదీని కలసినప్పుడల్లా కేసీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. పార్టీ మంత్రులు, ఎంపీలు హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌లతో పాటు బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షాను సైతం కలుస్తూ ఈ ప్రక్రియను సత్వరమే చేపట్టమని కోరుతున్నారు. అయితే రాజ్యాంగపరంగా, న్యాయపరంగా ఎదురవుతున్న చిక్కుల దృష్ట్యా ప్రత్యేకంగా ఒకటి, రెండు రాష్ట్రాలలో నియోజకవర్గాల పునర్విభజన సాధ్యం కాబోదని, దేశం మొత్తం మీద 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనతో పాటు ఈ రెండు రాష్ట్రాలలో కూడా జరుపనున్నట్లు పార్లమెంట్‌లో పలు పర్యాయాలు కేంద్ర మంత్రులు స్పష్టం చేశారు. అయినా పట్టువదలకుండా కేసీఆర్ ప్రభుత్వం పునర్విభజన కోసం ప్రయత్నం చేస్తూ వస్తున్నది.

2014 ఎన్నికలలో శాసనసభలో టీఆర్ఎస్‌కు స్పష్టమైన ఆధిక్యత లభించినా, ఈ ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశాలు ప్రతిపక్షాలకు లేకపోయినా సుమారు 30 మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్, టీడీపీ, బీఎస్పీ, వైసీపీ, సీపీఐ నుండి టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. వారిలో కొందరికి మంత్రి పదవి కూడా కట్టబెట్టారు. మరికొందరికి హామీలు ఇచ్చారు. తమది ఉద్యమపార్టీ అని చెప్పుకొనే కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని, ఉద్యమాన్ని విఫలం చేసేందుకు యత్నించిన వారికీ మంత్రివర్గంలో కీలక శాఖలు కట్టబెట్టారు. ఉద్యమానికి సంబంధం లేని వారు ఇప్పుడు ప్రభుత్వంలో కీలక పదవులలో ఉండడం సహజంగానే తొలి నుండీ ఉద్యమాన్ని అంటిపెట్టుకొని ఉన్నవారి లో నిరుత్సాహం కలిగిస్తోంది. ఫిరాయింపు దారులకు సర్దుబాటు చేయడం కోసం తమకు టికెట్లు ఇవ్వని పక్షంలో వచ్చే ఎన్నికల్లో పలువురు నాయకత్వంపై తిరుగుబాటు చేసే అవకాశం లేకపోలేదు. అందుకే నియోజక వర్గాల పునర్విభజన తమ రాజకీయ మనుగడకే

> **నియోజకవర్గాల పునర్విభజన సాధ్యం కాదనే సంకేతాలు కేంద్రం నుండి వెలువడుతూ ఉండడంతో కేసీఆర్ ఆందోళనకు గురవుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు లేవని స్పష్టం కావడంతోనే ఇతర పార్టీల నుండి టీఆర్ఎస్‌లోకి ఫిరాయింపులు దాదాపుగా ఆగిపోయాయి. పలువురు టీఆర్ఎస్ నాయకులూ ఇతర పార్టీలలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.**

కీలకంగా కేసీఆర్ భావిస్తూ వస్తున్నారు.


అయితే 2019లోనే కాకుండా 2024 ఎన్నికలలో కూడా నియోజకవర్గాల పునర్విభజన సాధ్యం కాదనే సంకేతాలు కేంద్రం నుండి వెలువడుతూ ఉండడంతో కేసీఆర్ ఆందోళనకు గురవుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు లేవని స్పష్టం కావడంతోనే ఇతర పార్టీల నుండి టీఆర్ఎస్‌లోకి ఫిరాయింపులు దాదాపుగా ఆగిపోయాయి. పలువురు టీఆర్ఎస్ నాయకులూ ఇతర పార్టీలలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. పార్టీ మారే ప్రయత్నం చేయకుండా వారిని కట్టడి చేయడం కోసమే సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికీ సీట్లు ఇస్తానని, అధైర్య పడవద్దని భరోసా ఇస్తున్నట్లు తెలుస్తున్నది.

వాస్తవానికి సగం మందికి పైగా శాసన సభ్యుల పట్ల వారి నియోజకవర్గ ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్నట్లు అధికార పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. కేసీఆర్ అంతరంగిక సర్వేలలో సైతం ఇప్పుడున్న ఎమ్మెల్యేలతో ఎన్నికలకు వెళ్తే సగానికిపైగా సీట్లలో పరాజయం ఖాయమని స్పష్టం అవుతోంది. అందుకే 40 నుండి 45 మంది ఎమ్మెల్యేలకు తిరిగి సీట్లు దక్కే అవకాశం లేదని ముఖ్యమంత్రి సన్నిహిత వర్గాలు భావిస్తున్నాయి. అదే జరిగితే, ఆయా స్థలాల్లో కొత్తవారిని అభ్యర్థులుగా నిలబెడితే, ముఖ్యంగా ఇతర పార్టీల నుండి వచ్చినవారికి టికెట్లు ఇస్తే టీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున తిరుగుబాటు వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఆ తిరుగుబాటును నివారించడానికి నియోజకవర్గాల పునర్విభజన అనివార్యంగా కేసీఆర్ భావిస్తున్నారు. అందుకు అవకాశాలు కనిపించక పోవడంతో సహజంగానే తీవ్ర కలవరానికి గురవుతున్నారు.

ఇప్పటికే పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కేసీఆర్ మీనమేషాలు లెక్కిస్తున్నారు. ప్రస్తుతం ఉన్నవిధంగా ప్రత్యక్ష ఎన్నికలలో సర్పంచిలను ఎన్నుకొంటే టీఆర్ఎస్ ఓడిపోతుందని భయపడుతున్నారు. చట్టంలో సవరణలు చేసి, సర్పంచ్‌లకు పరోక్ష ఎన్నికలు నిర్వహించి అధికార బలంతో తమవారిని గెలిపించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

మరోవంక ఆంధ్రప్రదేశ్ నాయకులతో సాన్నిహిత్యాన్ని ప్రదర్శిస్తూ హైదరాబాద్, చుట్టు పక్కల ప్రాంతాల ఓటర్లను ఆకట్టుకోవడం కోసం తంటాలు పడుతున్నారు. హైదరాబాద్ నుండి ఒకరిద్దరిని ఆంధ్రప్రదేశ్ నాయకులను టీఆర్ఎస్ అభ్యర్థులుగా నిలబెట్టే ప్రయత్నం కూడా జరుగుతోంది. ఓ వైపు అధికారం కోసం తంటాలు పడుతూ.. మరోవైపు పార్టీలో తిరుగుబాటు నివారించడం కోసం నియోజకవర్గాల పునర్విభజనే మార్గం అని భావిస్తున్నారు. అది కార్యరూపం దాల్చని పక్షంలో టీఆర్ఎస్ భవిష్యత్ అగమ్య గోచరంగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ■

కష్టాలను మరిచిపోవడం, రహస్యాలను దాచిపెట్టడం, అవకాశాలను సద్వినియోగపరచుకోవడం అనే మూడూ నిజంగా కష్టమైనవి. – చిలో




# కొలువుల జాతరకు మంగళం!

• ప్రవీణ్

నీళ్లు, నిధులు, నియామకాలు.. తెలంగాణ ఉద్యమానికి ప్రధాన కారణం. స్వరాష్ట్రంలోనైనా ఉద్యోగావకాశాలు వస్తాయన్న ఆశతో విద్యార్థులు, యువకులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా బలిదానాలు కూడా చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో వారి త్యాగాలు నిర్ణయాత్మక పాత్ర పోషించాయి.

రాష్ట్రం ఏర్పడగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేస్తామంటూ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు స్వయంగా భరోసా కల్పించారు. ఆ ఉద్యోగాలతో పాటు పెద్ద సంఖ్యలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామనీ హామీలు ఇచ్చారు. పైగా ఇంటికో ఉద్యోగం అంటూ.. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు హైదరాబాద్‌కు తరలి వస్తున్నాయని, లక్షల సంఖ్యలో ఉద్యోగావకాశాలు యువతకు లభించబోతున్నాయని ఐటీ మంత్రి కె.టి.రామారావు చెప్పుకొంటూ వస్తున్నారు. పెట్టుబడుల ఆకర్షణ పేరుతో తరచూ విదేశాలు చుట్టొస్తున్నారు. ఎందరో పారిశ్రామికవేత్తలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేశారని, ప్రభుత్వంతో ఒప్పందాలు కూడా కుదుర్చుకున్నరని నమ్మబలుకుతున్నారు.

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ అప్పుడప్పుడు ఉద్యోగ ప్రకటనలు చేయడమే గాని వాస్తవానికి చెప్పుకోదగిన నియామకాలు జరపలేదు. నియామకాల్లో పబ్లిక్ సర్వీస్ కమీషన్ తీవ్రంగా విఫలమవుతోంది. సక్రమంగా పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించలేక పోతోంది. ప్రభుత్వం చెబుతున్న ఉద్యోగ ఖాళీలకు, సర్వీస్ కమిషన్ జారీ చేస్తున్న ఉద్యోగ ప్రకటనలకు పొంతన కుదరడం లేదు. ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగాలు లభించక, ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడక రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగి ఆందోళన కలిగిస్తోంది.

ఐటీ రంగంలో ఏర్పడుతున్న సంక్షోభం ఉన్న ఉద్యోగాలకే ఎసరు పెట్టింది. ఉద్యోగులు జీతాలను తగ్గించుకొని పనిచేయాల్సి వస్తోంది. ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంపై విద్యార్థులు, యువకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాంతో తెలంగాణ ఉద్యమానికి నడిబొడ్డుగా నిలిచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలోకి రావడానికే కేసీఆర్ జంకుతున్నారు. దీంతో గత జనవరిలో ఇక్కడ జరగాల్సిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ మణిపూర్ తరలింది. తన నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థులు, యువకుల పట్ల కేసీఆర్ కక్ష సాధింపు ధోరణి ఆవలంభిస్తున్నారా అనే ప్రశ్నలు ఈ సందర్భంగా తలెత్తుతున్నాయి.

రెండు లక్షలకు పైగా ఉద్యోగ ఖాళీలు ఉంటే మొక్కుబడిగా ఉద్యోగ నోటిఫికేషన్‌లు విడుదల చేస్తున్నారు. అరకొరగా విడుదలవుతున్న ఉద్యోగ ప్రకటనలకు లక్షలాది మంది నిరుద్యోగులు పోటీ పడుతున్నారు. నిరుద్యోగ యువకులలో పెరుగుతున్న అసహనం ఆందోళన రూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పలు రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు సైతం ఈ అంశంపైనే ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయడం గమనార్హం.

ఉన్న ఖాళీలతో కనీసం 10 శాతం కూడా గత నాలుగేళ్లలో ప్రభుత్వం భర్తీ చేయలేదు. లక్ష మందికి పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని ఉద్యమ సమయంలో చెప్పిన నేతలు ఇప్పటి వరకు ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల నియామకాల కోసం మూడు నెలల క్రితం నోటిఫికేషన్ వచ్చింది. దీనిలో ఉమ్మడి పది జిల్లాల పరిధిలో కేవలం 8,792 పోస్టులను మాత్రమే ఖాళీగా చూపించారు. కేవలం నోటిఫికేషన్ కోసమే నాలుగేండ్లు కాలయాపన చేసిన ప్రభుత్వం, రాతపరీక్ష నిర్వహించి, ఎంపికైన వారికి నియామక ఉత్తర్వులు ఇచ్చేందుకు ఎంతకాలం పడుతుందోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చిన ప్రభుత్వం, పోస్టుల భర్తీ హామీ నెరవేరినట్టు ప్రకటించుకోవడం గమనార్హం. గురుకులాలతో కలిపి 16,658 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నామని అధికారులు ప్రకటించారు.

అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఒకటో తరగతిలో ఇంగ్లీష్ మీడియం తరగతులు ప్రారంభిస్తామని గతంలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రకటించారు. గడిచిన రెండేండ్లలో కేవలం సగం పాఠశాలల్లోనే ఇంగ్లీష్ మీడియం తరగతులు ప్రారంభించారు. ఇంగ్లీష్ మీడియంలో డిగ్రీ చదివిన టీచర్లు లేకపోవడంతో ఈ బడులు ప్రారంభించలేక పోతున్నట్లు చెబుతున్నారు. ఓ వైపు సరైన ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు నాణ్యమైన విద్య దూరమవుతుండగా.. ఉపాధ్యాయ ఖాళీల భర్తీలో టీఆర్ఎస్ ప్రభుత్వం నేరమయ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. ■



ఫిబ్రవరి 15న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొబ్బ భాగ్యరెడ్డి ప్రచార రథానికి జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు

వర్తమానం

# 'ఆయుష్మాన్ భారత్' ప్రపంచంలోనే అత్యుత్తమం

• సోలంకి శ్రీనివాస్

దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2018-19 బడ్జెట్ రూపొందించారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు కొనియాడారు. ఉత్తమమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీని ప్రశంసించారు. ఫిబ్రవరి 7న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన "ఏ టాక్ ఆన్ యూనియన్ బడ్జెట్ 2018"లో పి.మురళీధర్ రావు ప్రసంగించారు.

ఈ బడ్జెట్‌లో ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో తీసుకొచ్చేందుకు ప్రవేశపెట్టిన ఆరోగ్య బీమా సామాన్యుడికి భరోసానిస్తుందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా నామమాత్రపు రూ.330 ప్రీమియంతో రూ.5 లక్షల వైద్య బీమా లభించడం గొప్ప విషయమని అన్నారు. దీనివల్ల 10 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అంటే దాదాపు 50 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ పథకం ప్రపంచంలోనే అత్యుత్తమమైందని, ప్రపంచ దేశాలు సైతం దీనిపై ఆరా తీస్తున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల సామాన్యుడికి సైతం నాణ్యమైన వైద్యం అందుతుందని, మధ్యతరగతి కుటుంబాలు చికిత్స కోసం ఆస్తులమ్ముకోవాల్సిన దుస్థితి తలెత్తదని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకూ మేలు జరుగుతుందని, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలపై భారం తగ్గుతుందని తెలిపారు.

2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యం దిశగా బడ్జెట్‌లో వ్యవసాయాభివృద్ధికి పెద్దపీట దక్కిందన్నారు. కృషి సించాయి యోజన ద్వారా దేశంలోని 96 జిల్లాల్లో సాగునీటి వనరులను పెంచనున్నారని, ఫలితంగా రైతుకు సమృద్ధిగా నీరు లభించి ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కడ ధర ఉంటే అక్కడ తమ ఉత్పత్తులను అమ్ముకునే వెసులుబాటు కల్పిస్తోన్న ఈ-నామ్ ద్వారా రైతులకు మెరుగైన ధర లభిస్తుందన్నారు. ఈ బడ్జెట్‌లో మరిన్ని వ్యవసాయ మార్కెట్లను ఈ-నామ్‌తో అనుసంధానించడం వల్ల రైతుకు అధిక ధర లభిస్తుందన్నారు. ఇంకా




జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం వల్ల గణనీయమైన మేలు చేకూరుతుందన్నారు. మోదీ ప్రభుత్వం పంటలకు కనీస మద్దతు ధర పెంచిందని తెలిపారు. రైతులు పెట్టుబడి సమస్యలు ఎదుర్కోకుండా పంట రుణాలను గణనీయంగా పెంచారని అన్నారు. ఈ ఏడాది రూ.11 లక్షల కోట్ల వ్యవసాయ రుణాలను వితరణ చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నారంటే ఈ ప్రభుత్వం వ్యవసాయం అభివృద్ధిపై ఎంత దృష్టి పెట్టిందో అర్థం అవుతుందని మురళీధర్ విశ్లేషించారు.

బిజెపి వైవిధ్యమైన పార్టీ అని, వైవిధ్యమైన పాలన అందిస్తుందని వ్యాఖ్యానించారు. ప్రజల కోసమే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బిజెపి పాటుపడుతున్నాయని అన్నారు. మోదీ ప్రభుత్వం ఏర్పడ్డాకే దేశంలో నల్లధనం నిర్మూలన జరిగిందని తెలిపారు. జీఎస్టీ, పెద్ద నోట్ల రద్దు విప్లవాత్మక చర్యలని అభివర్ణించారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్లే దేశంలో పన్నులు కట్టేవారి సంఖ్య పెరిగిందని, పన్నాదాయం వృద్ధి చెందిందని తెలిపారు.

దేశ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు మోదీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని తెలిపారు. స్వచ్ఛ భారత్ పథకంతో మరుగుదొడ్ల నిర్మాణం జరిగి పేదలు గౌరవప్రదంగా జీవిస్తున్నారని, ఉజ్జ్వల యోజనతో ఉచిత ఎల్పీజీ కనెక్షన్లు లభించడంతో వంటింటి పొగ నుంచి మహిళలు విముక్తి చెందారని, ఇలా అనేక పథకాలు, కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఉద్దేశించనవేనని స్పష్టం చేశారు. గ్రామీణ విద్యుదీకరణ, రహదారుల నిర్మాణం, రైల్వేల అభివృద్ధి.. ఇలా మౌలిక వసతుల విషయంలో నాలుగేళ్లలోనే దేశం గణనీయమైన పురోభివృద్ధి సాధించిందని తెలిపారు. మోదీ అవినీతిరహిత పారదర్శక పాలనతో దేశం అభివృద్ధి చెందుతుంది కాబట్టే ప్రజలు బిజెపికి పట్టం కడుతున్నారని, 2014 తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లో బిజెపినే గెలిపించారని వివరించారు.

ఇక ఈ బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకూ సముచిత ప్రాధాన్యం దక్కిందని అన్నారు. రైల్వే కేటాయింపులు తెలంగాణకు రూ.1813 కోట్లు, ఏపీకి రూ.3670 కోట్లు లభించాయన్నారు. ఏపీ, తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి అత్యధిక నిధులిచ్చిన మొదటి ప్రభుత్వంగా కితాబిచ్చారు. రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయానికి రూ.10 కోట్లు, ఏఎండీ రీసెర్చ్ సెంటర్‌కు రూ.122 కోట్లు, డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు రూ.38 కోట్లు, ఐఐటీ హైదరాబాద్‌కు రూ.75 కోట్లు ఇలా తెలంగాణలో ఉన్న జాతీయ విద్యా సంస్థలు, కేంద్రాలకు పెద్దమొత్తంలో నిధులు కేటాయించారని అన్నారు. రాష్ట్రానికి ఇంకా ఏమన్నా రాలేదంటే అది టీఆర్ఎస్ వైఫల్యమే అని అభివర్ణించారు.

మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని మొదటి కోరింది బిజెపియేనని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ జాతర పట్ల ఉదాసీనంగా వ్యవహరించిందని విమర్శించారు. భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించలేదని మురళీధర్‌రావు మండిపడ్డారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రశంసార్హమైన కేంద్ర బడ్జెట్‌ను విమర్శించి పలువురు టీఆర్ఎస్ మంత్రులు తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి, సంక్షేమానికి సమపాళ్లలో కేటాయింపులు జరిపి రూపొందించిన అద్భుత బడ్జెట్‌పై పసలేని విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. టీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిలిచిపోయాయని విమర్శించారు. ఈ బడ్జెట్‌లో అన్ని రంగాలకు, అన్ని వర్గాలకు మేలు చేకూరుస్తుందని లక్ష్మణ్ స్పష్టం చేశారు. ■



# కళా బృందాలతో పల్లెపల్లెల్లో ప్రజా చైతన్యయాత్రలు

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రతిబింబించేలా.. టీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కళ్లకు కట్టేలా బిజెపి జన చైతన్య కళా మండలి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు.

ఫిబ్రవరి 19న త్యాగరాయ గానసభలో జరిగిన బిజెపి ధూం ధాం ప్రారంభోత్సవ కార్యక్రమంలో లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది కళాకారులేనని, కళాకారులు తమ ఆట పాటల ద్వారా ప్రజల్ని చైతన్య పరిచారని అన్నారు. తెలంగాణ సాధనలో కవులు, రచయితలు, గాయనీ గాయకుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు.

పది మంది వక్తల ఉపన్యాసాలను ఒక్క పాట ద్వారా చెప్పి... ప్రజల్ని సంఘటితం చేయొచ్చని అన్నారు. నిజాం నవాబు కబంధ హస్తాల్లో చిక్కుకున్న తెలంగాణ సమాజాన్ని విముక్తి చేసేందుకు బండి యాదగిరి రాసిన “బండెనక బండి కట్టి..” వంటి పాటలు కీలక పాత్ర పోషించాయని డా॥ లక్ష్మణ్ అన్నారు.

ఉద్యమాలు, పోరాటాలకు తెలంగాణ సమాజం పెట్టింది పేరని, బలిదానాల పునాదులపై ఏర్పడ్డ రాష్ట్రంలో.. అమరుల త్యాగాలకు విలువ లేకుండా పోయిందని ఆయన అన్నారు. టీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. సొంత రాష్ట్రంలోనూ రైతుల ఆత్మహత్యలు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రం ఏర్పడి నాలుగేళ్లు కావొస్తున్నా రైతులు, యువకుల ఆత్మహత్యలు కొనసాగడం.. పాలకుల దుర్నీతికి అద్దం పడుతుందన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ముసుగులో టీడీపీ పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. గావ్, గరీబ్, కిసాన్ అనే నినాదంతో ప్రధాని నరేంద్రమోదీ అవినీతిరహిత పాలన కొనసాగిస్తున్నారని, మోదీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా జన చైతన్య కళామండలి ప్రదర్శనలు ఉంటాయని లక్ష్మణ్ తెలిపారు. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనారిటీలు.. ఇలా అన్ని వర్గాల ప్రజల సమస్యలను ఎలుగెత్తి చాటేలా ధూం ధాం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిన దోపిడీ విధానాలు టీఆర్ఎస్ పాలనలోనూ కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా అవినీతి, నియంతృత్వ, కుటుంబ పాలన కొనసాగుతుందని, వీటన్నింటిని జనచైతన్య కళామండలి కళాకారులు ప్రజల్లోకి తీసుకెళతారని చెప్పారు. వచ్చే 2019 ఎన్నికల వరకు జన చైతన్య కళాబృందాలు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తాయని తెలిపారు. చక్కని సాహిత్యం, గేయాలతో ప్రజా చైతన్య యాత్రలు కొనసాగుతాయన్నారు.

రెండు పూటలా తిండికి కూడా నోచుకోని దుస్థితిలో తెలంగాణలో చాలా మంది కళాకారులున్నారని, దగాపడ్డ కళాకారులు, కవులు, రచయితలు మరో సామాజిక, ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం సంఘటితంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందని డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు.

ఈ బిజెపి ధూం ధాం ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ మనోహర్ రెడ్డి, జన చైతన్య కళామండలి కన్వీనర్ ముద్దా మోహన్ రెడ్డి, సంగీత దర్శకుడు మంత్రా ఆనంద్, రచయిత మౌనశ్రీ మల్లిక్, వైభవ్ తదితరులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**




ఎంత చదివామన్నది కాదు, ఆ చదువు ఎంత సంస్కారం నేర్పిందనేదే ముఖ్యం. – వివేకానంద


एअर इंडिया






The Millennial Moment





**Declaration No. K1852/SB/81/2005**

**R.N.I. No.52751/91, Postal Regd. No.H-HD-GPO/018/2018-2020**
**Date of Publication : 19-02-2018**
**Date of Posting : 23-02-2018**












Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU** on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan, opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.